తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
బుధవారం
28 జనవరి 2026
పేజీలు : 8

# కోట్లాది రూపాయలతో మున్సిపాల్‌ను అద్భుతంగా తీర్చిదిద్దుతా

- 15 కోట్లతో సీ సీ , డ్రైనేజీల నిర్మాణాలు
- మరో 2 కోట్ల డి ఎం ఎఫ్ టి బిటి రోడ్ల నిర్మాణం
- అభివృద్ధి పథంలో సుల్తానాబాద్ పట్టణం
- 6 కోట్ల రూపాయలతో 11,12,13,14,15 వార్డుల్లో కార్యక్రమాలు



**సుల్తానాబాద్,జనవరి 27(జనంసాక్షి) :** మున్సిపల్ ను అభివృద్ధి పరచడమే లక్ష్యంగా కోట్లాది రూపాయలతో అద్భుతంగా మలి చేందుకు కృషి చేస్తున్నామని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు అన్నారు. మంగళవారం సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో 1.37 కోట్లు,12 వ వార్డులో 63 లక్షలు, 13 వ వార్డులో 1.87 కోట్లు,14 వ వార్డులో 93 లక్షలు, 15 వ వార్డులో 1,07 కోట్లు, డి ఎం ఎఫ్ టి 2 కోట్ల రూపాయలతో సిసి రోడ్లు డ్రైనేజీలు, కుల సంఘాల భవనాలు ప్రహరీ గోడల నిర్మాణాల కు మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ శంకుస్థాపనలు చేపట్టారు. అనంతరం మాట్లాడుతూ,రానున్న రోజుల్లో సుల్తానాబాద్ పట్టణాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. మరో రెండు కోట్ల డి ఎం ఎఫ్ ఎ నిధులను వెచ్చించి పట్టణాన్ని అద్భుతంగా తీర్చిదిద్దెల కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి చేపట్టిన అనంతరం కోట్లాది రూపాయలతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను నిర్విరామంగా కొనసాగిస్తున్నామని అన్నారు. అందులో భాగంగా సుల్తానాబాద్ మున్సిపాలిటీలో సి సి రోడ్లు డ్రైనేజీలు, బి టి రోడ్ల,తో కాలుకు మట్టి అంటని కాలనీ లుగా మార్చు తున్నామన్నారు. . గత పాలకులు 10 సంవత్సరాలలో చేయని అభివృద్ధిని తాము అధికారంలోకి వచ్చాక చేసి చూపిస్తున్నామని పట్టణంపై సమతి తల్లి ప్రేమను చూపి పాత తాలూకా అయినా ఈ ప్రాంతంలో ఉన్న కార్యాలయాలను సైతం తరలించకపోయినా దౌర్భాగ్యపు పాలన గత పాలకులదే అన్నారు. వీటితోపాటు డిఎం ఎఫ్.టి నిధులు 2 కోట్లతో మరింత అభివృద్ధి పరుస్తామని పేర్కొన్నారు. మండల కేంద్రానికి అన్ని గ్రామాల నుండి డబుల్ రోడ్డు సౌకర్యాన్ని కల్పిస్తామని సెంటర్ లైటింగ్ తో పాటు సుల్తానాబాద్ చెరువు కట్టను 8 కోట్ల రూపాయలతో మినీ ట్యాంక్బండ్ గా మార్చేందుకు కృషి చేస్తున్నామన్నారు . పట్టణం అభివృద్ధి లక్ష్యంగా కోట్లాది రూపాయలతో రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. రెండు సంవత్సరాల కాలంలోనే రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెడుతుందని ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఏ అభ్యర్థికి టికెట్ ఇచ్చిన వారిని గెలిపించాలని మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యన్నారు. అధికారం చేపట్టిన రెండు సంవత్సరాల కాలంలోనే అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థానానికి తీసుకువచ్చామని పేర్కొన్నారు. 11వ వార్డులో పద్మశాలి కమ్యూనిటీ హాల్ నూతన భవన నిర్మాణానికి 20 లక్షల రూపాయల నిధులతో భూమి పూజ చేపట్టారు. బిసి కమ్యూనిటీ హాల్ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి పూజ నిర్వహించారు.

**రైతులకు అండగా నిలుస్తా :**
అనంతరం మున్సిపల్ పరిధిలోని ఆరేపల్లి నుండి ఎలిగేడు మండలం రఖలు దేవు పల్లి చెరువు కట్ట వరకు ఉన్న రైతుల పొలాలకు వెళ్లే రహదారి ఇబ్బందికరంగా ఉండడంతో స్థానిక రైతులు నాయకుల తో కలిసి స్వయంగా ద్విచక్ర వాహనంపై వెళ్లి పరిశీలించారు వారి కోరిక మేరకు త్వరలో రోడ్డు నిర్మాణం చేపడతానని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, శ్రీగిరి శ్రీనివాస్, సాయిరి మహేందర్, గాజుల రాజమల్లు, పన్నాల రాములు, వేగోళం అబ్బయ్య గౌడ్, సిద్ధ తిరుపతి, అమిరి శెట్టి రాజలింగం, తిరుపతి, కుమార్ కిషోర్,ఊట్ల రమ వరప్రసాద్, , బిరుదు సమత కృష్ణ, ఊట్ల వర ప్రదీప్, చింతల సునీత రాజు, గరిగే శ్రీనివాస్, వేగోళం కరుణాకర్ గౌడ్, దున్నపోతుల రాజయ్య, గాదాసు రవీందర్, ఈర్ల శేఖర్, తొర్రికొండ ప్రభాకర్, సముద్రాల విష్ణు, దున్నపోతుల మధు, ఆరేపల్లి కిరణ్ కుమార్,ధన నాయక్ శ్రీనివాసరావు, గాజుల హరీష్, అమీనోద్దీన్ నన్ను, మేడి శ్రీనివాస్, న్యాతరి శ్యాంసుందర్, న్యాతరి దేవేందర్, లతోపాటు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పలువురు పాల్గొన్నారు.

## డబల్ బెడ్ రూంల వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తాం

- ఎమ్మెల్యే సిహెచ్ విజయరామణారావు



**పెద్దపల్లి,జనవరి 27(జనంసాక్షి) :**
పెద్దపల్లి పట్టణ అభివృద్ధిలో భాగంగా యుఐడిఎఫ్ (అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ నిధులు )ద్వార కూనరం రోడ్ లో గల డబల్ బెడ్ రూంల వద్ద 1.3 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయరామణరావు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు చందపల్లి డబల్ బెడ్ రూంల వెళ్లే దారి మరియు ఇతరత్ర అభివృద్ధి కొరకు దాదాపు 2 కోట్ల రూపాయలు పై చిలుకు ఖర్చు చేస్తున్నామని రాంపల్లి డబల్ బెడ్ రూంల వద్ద ఒక్క కోటి మూడు లక్షల రూపాయలతో ఇంటర్నల్ రోడ్లు మరియు స్ట్రోమ్ వాటర్ నిర్మాణం పూర్తి చెయ్యడం జరుగుతుందనీ డబల్ బెడ్ రూంల వద్ద లైట్లు ఏర్పాటు చేస్తామని రోడ్లకు ఇరువైపుల చెట్లను పెంచి మంచి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో పట్టణంలోని 3,21,36 వార్డ్ లకు సంబందించిన 29 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను అందజేశారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న ప్రజలకు, నాయకులకు మరియు మీడియా మిత్రులకు ధన్యవాదలు తెలియజేసారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్,మేనేజర్ లింగయ్య,అసిస్టెంట్ ఇంజనీర్ సతీష్ మున్సిపల్ సిబ్బంది మరియు నాయకులు పాల్గొన్నారు.

## జనంసాక్షి క్యాలెండర్ ఆవిష్కరణ

**పెద్ద కొడప్గల్ జనవరి 27 (జనంసాక్షి):**
జనంసాక్షి 2026 నూతన సంవత్స క్యాలెండర్ ను మంగళవారం పెద్ద కొడప్గల్ ఎంపీడీవో బిఆర్ అభినవ్ చందర్, ఎస్సై అరుణ్ కుమార్ యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజల సమస్యలు అధికారుల దృష్టికి తీసుకు వస్తూ పరిష్కారం దిశగా మార్గదర్శకంగా నిలుస్తున్న జనంసాక్షి పత్రికను అభినందించారు. ఎలాంటి వివక్ష, పక్షపాతం లేకుండా అన్ని వర్గాల వార్తలను ప్రచురిస్తూ జనం మెచ్చేలా జనంసాక్షి దినపత్రిక పనిచేస్తున్న దని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సుదర్శన్, సిబ్బంది పాల్గొన్నారు.





## ప్రశంసా పత్రం అందుకున్న పోతుగల్ ఎస్ బిఐ బ్రాంచ్ మేనేజర్



**ముస్తాబాద్ జనవరి 27 (జనం సాక్షి)**ముస్తాబాద్ మం డలంలోని పోతిగల్ ఎస్బిఐ వ్యవసాయ వాణిజ్య శాఖ బ్రాంచ్ మేనేజర్ సలానా శ్రీకాంత్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అం దుకున్నారు. ఉత్తమ సేవలు అందించినందుకు గాను ఆయనను జిల్లా అధికార యంత్రాంగం ఉత్తమ ఉద్యోగ ఎంపిక చేసింది సిరిసిల్ల జిల్లా కేంద్రంలో 77వ గణతంత్ర దినోత్సవం వేడుకల్లో సందర్భంగా ఇన్చార్జి కలెక్టర్ గరిమ అగ్ర వాల్ పోతుగల్ ఎస్ బిఐ బ్రాంచి మేనేజర్ ప్రశంసా పత్రని అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు అభినందించారు

## పదవ తరగతి విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### డి.ఈ.ఓ డాక్టర్ జగన్మోహన్ రెడ్డి




**సిరిసిల్ల టౌన్ జనవరి 28 (జనం సాక్షి)**సిరిసిల్లలోని ప్ర భుత్వ ఉన్నత పాఠశాల లో పదవ తర గతి పరీక్షలలో మెరుగైన ఫలితాల కోసం తల్లి తండ్రులతో సమావేశం నిర్వ హించారు. ఈ సమావే శానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ జగన్మోహన్ రెడ్డి హాజరై విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ. విద్యార్థులు ప్రతిరోజు ఉదయం సాయంత్రం స్పెషల్ క్లాసులకు తప్పనిసరిగా హాజరుకావాలని, ఇంటి వద్ద సెల్ఫోన్ ఎక్కువగా ఉపయోగించవద్దని, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈసారి పదవ తరగతి పరీక్షలకు ప్రతి పరీక్షకు మధ్యలో మూడు నాలుగు రోజుల సమయము ఉంటుందని, ఆ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పదవ తరగతి పరీక్షలలో మెరుగైన రిజల్ట్ సాధించడం కోసం తల్లిదండ్రులకు, విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ చకినాల శ్రీనివాస్ , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు రవీందర్, తిరుపతి,వి,రవీందర్ దేవిడ్సన్ , ప్రభాకర్, రాజేశం, రమాదేవి, విజయ, రాధిక, నిరోషా విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జనం మెచ్చే పత్రిక..జనంసాక్షి దినపత్రిక

### 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్ బాబు

**మంథని, (జనంసాక్షి) :** జర్నలిజం విలువలను కాపాడుతూ.. ఎలాంటి వివక్ష, పక్షపాతం లేకుండా అన్ని వర్గాల వార్తలను ప్రచురిస్తూ జనం మెచ్చేలా జనంసాక్షి దినపత్రిక ముందుకు సాగుతున్నదని తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గం కేంద్రంలోని వారి నివాస ఆవరణలో మంత్రి శ్రీధర్ బాబు తన చేతుల మీదుగా జనంసాక్షి 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. నిష్పక్షపాతంగా వార్తలను తనదైన శైలిలో అందిస్తూ జనంసాక్షి దినపత్రిక తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని, గుర్తింపును సంపాదించుకుందని కితాబిచ్చారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కమాన్ పూర్ మండల అధ్యక్షులు ఎస్.ఎస్.అన్వర్, జిల్లా కార్యదర్శి సయ్యద్ ఇక్బాల్, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు మల్యాల మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐ సభ్యత్వ నమోదు కార్యక్రమం



**ముస్తాబాద్ జనవరి 27 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండల పోతుగల్ గ్రామంలో ప్రారంభించడం జరిగింది ప్రతి సంవత్సరం సిపిఐ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుంది అందులో భాగంగానే పోతుగల్ గ్రామ శాఖ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, సిపిఐ మండల నాయకుడు అనమేని బూదన్న చంద్రం, రవిశంకర్ ,బాలయ్య, రాజయ్య, మల్లయ్య ఆనంద్, రాజశేఖర్, తదితరులు పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ గుంటి వేణు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ మొన్ననే 100 సంవత్సరాల ఉత్సవాల నిర్వహించుకున్నది ప్రతి సంవత్సరం కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలను సభ్యులను పెంచుకొనే కార్యక్రమంలో భాగంగానే ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ముఖ్యంగా పాలక ప్రభుత్వాల దోపిడి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేయడం నిర్మాణపరంగా పార్టీ ప్రజాసంఘాలను పటిష్టం చేయడం కోసం ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుంది అంతేకాకుండా కమ్యూనిస్టు పార్టీని నిర్బంధాల మధ్యన అరెస్టుల మధ్యన నిలబెట్టుకునే విధంగా సిపిఐని తీర్చిదిద్దడానికి ఉపయోగపడుతుంది దేశంలో ఉన్న మోడీ ప్రభుత్వ అణిచివేత విధానాలకు వ్యతిరేకంగా ప్రజలకు ఉపయోగపడే అనేక పరిశ్రమలను ప్రైవేటుకరిస్తూ నిరుద్యోగాన్ని పెంచే విధంగా అదా నీ అంబానీలకు భారత సంపదను దోచిపెట్టే విధంగా కొనసాగిస్తున్న మోడీ విధానాలకు వ్యతిరేకంగా బలమైన కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం చేసే విధంగా ఈ సభ్యత నమోదు కార్యక్రమం ఉపయోగపడుతుంది ప్రతి గ్రామంలో కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలను ప్రజాసంఘాల నిర్మాణం చేయబోతున్నాం ఈ క్రమంలో దేశంలో మోడీ ప్రభుత్వం అణిచివేత విధానాలకు వ్యతిరేకంగా విశాల ప్రాతిపదిక పైన ప్రజలను ప్రజాస్వామిక వాదులను కలుపుకొని ఉపాధి హామీ చట్టాన్ని తుంగలో తొక్కి ఆదా అని అంబానీలను బలోపేతం చేయడానికి విబిజి రాంజీ అనే కొత్త చట్టాన్ని తీసుకొచ్చి దేశంలో 12 కోట్ల మంది ఉపాధి హామీ కార్మికులను రోడ్డున పడేసే విధానానికి బిజెపి ప్రయత్నం చేస్తా ఉంది దేశవ్యాప్తంగా ఉన్న ఉపాధి హామీ కార్మికులైన 12 కోట్ల మందిని సమీకరించే పనిలో పోరాడే పనిలో సిపిఐ ఉందని తెలియజేస్తున్నాం అన్నారు

## ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### అదనపు కలెక్టర్ గడ్డం నగేష్



**సిరిసిల్ల టౌన్ జనవరి 28 (జనం సాక్షి)**వచ్చే నెల ఫిబ్రవరి 25 తేదీ నుంచి మార్చి 16 వ తేదీ వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఛాంబర్ లో అదనపు ఎస్పీ డి.చంద్రయ్య తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ప్రశ్నపత్రాలను పరీక్షా కేంద్రాలకు తరలించే సమయంలో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఇతరులు ఎవరూ కూడా పరీక్షా కేంద్రాల్లో ఉండరాదని, గుర్తింపు పొందిన వారిని తప్ప ఎవరినీ అనుమతించరాదని ఆదేశించారు.వేసవి దృష్ట్యా వైద్య శాఖ అధికారులు పరీక్షా కేంద్రాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట మహిళా పోలీస్ సిబ్బందికి డ్యూటీ కేటాయించాలని సూచించారు. కేంద్రాల్లో పరీక్ష రాసే వారికి అన్ని వసతులు కల్పించాలన్నారు.కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శరత్ కుమార్, వైద్య ఆరోగ్య, ఎలక్ట్రిసిటీ, రెవెన్యూ, పోస్టల్, ఇంటర్మీడియట్ విద్య, ఆర్టీసీ సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నాగరాజు కుటుంబానికి చెక్కు అందజేత

మల్లాపూర్, జనవరి 27, మండలంలోని గోరేపెల్లి గ్రామానికి చెందిన మదం నాగరాజు అను వ్యక్తి కరెంట్ షాక్ కు వలన చనిపోగా వారి కుటుంబానికి విద్యుత్ శాఖ ద్వారా 450000 నాలుగు లక్షల యాభై వేలు చెక్కు మరియు యాభై వేల రూపాయల నగదు మొత్తం 5 లక్షల రూపాయలు తెపిచి వారి కుటుంబానికి అందించిన కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు.ఈకార్యక్రమంలో గొర్రెపెల్లి గ్రామ సర్పంచ్ వెంకటరెడ్డి .ఉపసర్పంచ్ రాజు. శ్రావణ్ కోటగిరి ఆనంద్ గౌడ్, పాల్గొన్నారు.



## షటిల్ టోర్నమెంట్ విజేతలకు బహుమతుల అందజేత



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామంలో ఈ నెల 25, 26వ తేదీల్లో కమాన్ పూర్ మండల షటిల్ టోర్నమెంట్ నిర్వహించారు. హోరహోరిగా జరిగిన షటిల్ టోర్నమెంట్ లో మొదటి విజేతలుగా కమాన్ పూర్ కు చెందిన జంగపల్లి రవి, మేడగొని సాయికిరణ్ టీం, రెండవ విజేత కల్వల రాకేష్ , కోలేటి మహేష్ టీం గెలుపొందగా, మొదటి విజేతలకు 3000/- రూ. జూలపల్లి గ్రామ ఉపసర్పంచ్ గడ్డం రాజమహేందర్ , రెండవ విజేతలకు బొల్లపల్లి సందీప్ 2000/- రూ లు అందజేశారు. అలాగే గెలుపొందిన వారికి జూలపల్లి గ్రామానికి చెందిన ఎండి. సర్జిల్ పర్వీజ్ స్మారకార్థం గా షీల్డ్ లు వారి తమ్ముడు, మిత్రులు అందజేశారు.

# ఘనంగా హజ్రత్ తాజుద్దీన్ బాబా జన్మదిన వేడుకలు



**గోదావరిఖని, జనంసాక్షి :**గోదావరిఖని పట్టణంలో హజ్రత్ తాజుద్దీన్ బాబా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం నారాదాసు సతీష్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. ఈ సందర్భంగా గోదావరిఖని పట్టణ ప్రధాన చౌరస్తాలోని ఆటో స్టాండ్ వద్ద నుంచి పవిత్రమైన "సందల్" (గంధం) ఊరేగింపు ఘనంగా ప్రారంభమైంది. ప్రత్యేకంగా అలంకరించిన "సందల్"ను భక్తులు భక్తి శ్రద్ధలతో మోసుకుంటూ ప్రధాన చౌరస్తా నుండి లక్ష్మీనగర్, కళ్యాణ్ నగర్, ఉల్లిగడ్డ బజార్ మార్గంగా రమేష్ నగర్ దర్బార్ వరకు ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ ఊరేగింపులో వేలాది మంది భక్తులు పాల్గొని హజ్రత్ తాజుద్దీన్ బాబా నామస్మరణ చేస్తూ తమ మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల ఆనందోత్సాహాల నడుమ మహిళలు, పిల్లలు కోలాటాలు వేస్తూ, యువకులు ఉత్సాహంగా చిందులు వేస్తూ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. రమేష్ నగర్‌లోని కాకతీయ దర్బార్‌లోకి "సందల్" ప్రవేశించిన సందర్భంగా భక్తులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం హజ్రత్ తాజుద్దీన్ బాబా ఆశీస్సులు అందరికీ కలగాలని కోరుకుంటూ వేలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అన్నదానంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని భక్తిశ్రద్ధలతో స్వీకరించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా సాగేందుకు నిర్వాహకులు, స్థానిక యువకులు, స్వచ్ఛంద సేవకులు విశేషంగా కృషి చేశారు. హజ్రత్ తాజుద్దీన్ బాబా జన్మదిన వేడుకలు గోదావరిఖని పట్టణంలో సామరస్యాన్ని, సోదర భావాన్ని చాటేలా ఘనంగా నిర్వహించారు.

# బహిరంగంగా వెళ్తే రహస్యం ఎలా అవుతుంది

**మంథని, (జనంసాక్షి) :** ప్రజాస్వామ్యంలో బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తుల మధ్య జరిగే ప్రతి చర్చకు రాజకీయాలను ఆపాదిస్తూ "రహస్య భేటీ" అంటూ విష ప్రచారం చేయడం తగదని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మంత్రుల భేటీపై సోషల్ మీడియా, ప్రసార మాధ్యమాల్లో జరుగుతున్న అసత్య ప్రచారాన్ని మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందేందుకే కొందరు కావాలనే పని గట్టుకొని ఇలాంటి తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. "ప్రజాస్వామ్యంలో క్యాబినెట్ అనేది ఒక యూనిట్. పాలనాపరమైన అంశాల్లో ఎక్కడా జాప్యం ఏర్పడకుండా ఉండటానికి సీనియర్ మంత్రులుగా మేం చర్చించుకుంటే అందులో తప్పేముంది... ? అది ప్రభుత్వ సమష్టి బాధ్యత. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నివాసంలో మేము భేటీ అయ్యి పాలనాపరమైన అంశాలను చర్చించాం" అని స్పష్టం చేశారు. "లోక్ భవన్ లో ఎట్ హోమ్ కార్యక్రమం ముగిసిన తర్వాత అందరి ముందే మేమంతా ఒకే కారులో వెళ్లాం. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ తరపున అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించాం. ప్రజాస్వామ్యంలో ఎన్నికల సన్నద్ధత అనేది రాజకీయ పార్టీల ప్రాథమిక బాధ్యత. దీనికి కూడా లేనిపోని రంగులు పూయడం సమంజసం కాదు" అని అన్నారు. "నిర్మాణాత్మకమైన విమర్శలను మేము ఎప్పుడూ స్వాగతిస్తాం. కానీ వ్యక్తిత్వ హననానికి, ఊహాజనిత కథనాలకు పాల్పడితే అది ప్రజాస్వామ్యానికే ప్రమా దకరం. రాష్ట్రాభివృద్ధి కోసం... భావితరాల భవి ష్యత్తు కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తున్న మా ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేయడం ఇకనై నా మానుకొని రాష్ట్రా భివృద్ధిలో భాగస్వామ్యం కావాలి" అని కోరారు.




# మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటాలి

## మున్సిపల్ ఎన్నికల బీఆర్ఎస్ సమన్వయకర్త శ్రీధర్ రెడ్డి




**మంథని, (జనంసాక్షి) :** మనం పోటీ చేసే వార్డులు, ప్రాంతాల్లో ఎంత అనుకూలత ఉన్నా ఓటరు ఇంటికి వెళ్లి ఓటు అభ్యర్థించాలని తెలంగాణ రాష్ట్ర విద్య సంక్షేమం ,మౌళిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషన్ మాజీ చైర్మెన్, మంథని మున్సిపల్ ఎన్నికల బీఆర్ఎస్ పార్టీ సమన్వయకర్త రావుల శ్రీధర్ రెడ్డి అన్నారు. మంగళవారం మంథని పట్టణంలోని రాజగృహాలో మంథని మాజీ ఎమ్మెల్యే టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పుట్ట మధు అధ్యక్షతన నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని నాయకులకు, పార్టీశ్రేణులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో బలమైన నాయకత్వం ఉందన్నారు. తాను బీఆర్ఎస్ పార్టీలోకి వచ్చిన నాటి నుంచి అనేక ఎన్నికలు చూశానని, ఎక్కడకు వెళ్లినా గ్రామీణ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు పార్టీ కోసం బలంగా పని చేసి అధికారంలోకి రావాలనే కోరిక పార్టీ శ్రేణుల్లో కన్పించిందన్నారు. అధికారంలో లేకపోయినా రెండేళ్లకాలంలో అధికార పార్టీ ఎంత ఒత్తిడి తెచ్చినా గ్రామస్థాయిలో ఒక్కరు కూడా పార్టీని వీడకపోవడమే పార్టీకి ఉన్న బలమన్నారు. కేసీఆర్ ప్రభుత్వం మళ్లీ వస్తుందనే ప్రజల్లో ఏర్పడిన నమ్మకం నాయకులకు అర్థం అవుతుందన్నారు. గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉండి పదేళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వం పాలించిన తీరు, మళ్లీ బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్ల కాల వ్యత్యాసాన్ని ప్రజలు బేరీజు వేసుకుంటున్నారని అన్నారు. ఈనాడు ప్రజల మనసులో ఉన్నదాన్ని నిజం చేయాలంటే బలంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే పార్టీశ్రేణులు క్రమశిక్షణతో సమిష్టిగా పనిచేసి గ్రామపంచాయతీల్లో సర్పంచ్ స్థానాలను గెలుచుకోవడం జరిగిందని, రాబోయే మున్సిపల్ ఎంపీటీసీ జెడ్పీటీసీలను అదే తరహాలో గెలిపించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని గెలుపు దిశగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

# ప్రజా సమస్యలను పరిష్కరిస్తాం

## గ్రామ సభలో కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్

**మంథని, (జనంసాక్షి) :** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తామని కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ అన్నారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు. కమాన్ పూర్ క్రాస్ రోడ్డు నుంచి శ్రీపాద విగ్రహం వరకు సెంట్రల్ లైటింగ్, ఆదివారాహ స్వామి గుడికి వెళ్లే రహదారి సిసి రోడ్డు నిర్మాణం, పలువాడల్లో పెండింగ్ లో ఉన్న సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని, డ్రైనేజీల నిర్మాణం చేపట్టాలని ప్రజలు గ్రామసభ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజా వినతులపై గ్రామ సభలో తీర్మానం చేశారు. ఈ గ్రామ సభలో పంచాయతీ కార్యదర్శి అల్వాల మారుతి, ఉప సర్పంచ్ రఫిక్ సోహెల్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# పైపులైన్ లికేజిలకు మరమ్మత్తులు చేయించిన సర్పంచ్



**ముత్తారం జనవరి 27(జనంసాక్షి)** ముత్తారం మండలం మచ్చుపేట గ్రామంలోని పైపులు లీకేజీ కావడంతో సర్పంచ్ చిలువేరి జ్యోతి లక్ష్మణ్ మంగళవారం వాటికి మరమ్మత్తులు చేయించి ప్రజలకు త్రాగు నీటి సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామంలో పలుచోట్ల పైపులైన్ పగిలి నీటి కోసం గ్రామ ప్రజలు అవస్థలు పడుతున్న విషయం తెలిసిన వెంటనే సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. త్రాగు నీటి కోసం ప్రజలు ఇబ్బంది పడకూడదు అనే సంకల్పంతో వెంటనే స్పందించి పైపులు పగిలిన చోట మరమ్మతులు చేయించడం జరిగింది అన్నారు. అలాగే గ్రామంలో పర్యటించి సమస్యలను గుర్తించడం జరిగింది అని తెలియజేశారు. గ్రామస్థులకు నీటిసమస్యను పరిష్కరించడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించింది అన్నారు. గ్రామ పంచాయితీ పరిధి లోని ఎలాంటి సమస్యలు వున్నప్పటికీ తమ దృష్టికి వస్తే వెంటనే స్పందించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలియజేశారు. ప్రజలు తన మీద పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నాను సర్పంచ్ అన్నారు. వారివెంట మాధసి వనజ నరేష్,సిరారపు కొమురయ్య తోపాటు తదితరులు ఉన్నారు

# రాయికల్ మండల క్లబ్ కార్యదర్శి గా వాసరి రవి ఏకగ్రీవ ఎన్నిక



**జనం సాక్షి రాయికల్ :**రాయికల్ మండల క్లబ్ కార్యదర్శి గా వాసరి రవి ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. రాయికల్ పట్టణం లోని మండల క్లబ్ కల్యాణ మండపం ఆధ్వర్యంలో సోమవారం రాత్రి క్లబ్ ఎన్నికలు జరిగాయి. ఇట్టి ఎన్నికల్లో సంయుక్త కార్యదర్శి గా చెరుకు మహేశ్వర శర్మ,కోశాధికారిగా చౌడారపు లక్ష్మీనారాయణ, క్రీడా కార్యదర్శి గా బత్తిని భూమయ్య,సాంస్కృతిక కార్యదర్శి గా కొత్తపల్లి ప్రసాద్, కార్యవర్గ సభ్యులుగా బొంగోని భూమాగౌడ్, సింగని రమేష్,నీరటి శ్రీనివాస్, బాపురపు నర్సయ్య,కొత్తపల్లి గోపాల్ ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు. ఇట్టి ఎన్నికల్లో కమిటీ కన్వీనర్, క్లబ్ ఫౌండర్ మోర హన్మాండ్లు, మాజీ కార్యదర్శి రుకుక్లబ్ సీనియర్ నాయకులు కాటిపెల్లి గంగారెడ్డి, గోపి రాజారెడ్డి,ఎద్ధండిసదాశివా రెడ్డి, కుర్మ మల్లారెడ్డి, లక్ష్మీనారాయణ,సాయిరెడ్డి, లింగారెడ్డి,క్లబ్ సభ్యులు వివిధ గ్రామాల క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారక్క ఉత్సవాల్లో ఎన్సిసి వాలంటీర్లు



**గోదావరిఖని, జనంసాక్షి :**ఈ నెల 28నుండి మొదలు కాబోయే సమ్మక్క సారలమ్మ ఉత్సవంలో వాలంటీర్ సర్వీసులో పాల్గొనేందుకు గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు మరియు ఎన్. సీ. సీ. క్యాడెట్స్ (మొత్తం 60 మంది) ఈరోజు బ్రీఫింగ్ కోసం అమ్మవారి గద్దెల దగ్గరికి బయలుదేరి వెళ్ళారు. వాలంటీర్లు ఉద్దేశించి ఎసిపి, డి.ఎస్.పి. భక్తులకోసం వాలంటీర్లు చేసే సర్వీసు లో తీసుకోవలసిన జాగ్రత్తలు, డ్యూటీల వివరాలు, పాటించవలసిన నియమాల గురించి వివరిస్తారు. విద్యార్థుల్లో ఇప్పటి నుండే సామాజిక సేవ, అధికారుల బాధ్యతలు మరియు నాయకత్వ లక్షణాలను అలవరచడమే లక్ష్యంగా వాలంటీర్ సర్వీస్ ఉంటుందని వైస్ ప్రిన్సిపల్ ఏ సాంబశివ రావు, మరియు ఎన్. ఎస్. ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా. ఏం. నరేష్, డా. డి. కిరణ్మయి అన్నారు.

# సింగరేణి ఉత్తమ అధికారిగా శ్రవణ్ కుమార్

**గోదావరిఖని, జనంసాక్షి:**77 వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భముగా ఆర్జీ.1 ఏరియా నుండి ఉత్తమ అధికారిగా ఎంపికైన దేవర శ్రావణ్ కుమార్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్, పర్సనల్ డిపార్ట్ మెంట్, ఆర్.జి-1 కార్పోరేట్ కొత్తగూడెం నందు వారికి సింగరేణి ఎండి ద్వారా ఉత్తమ అధికారిగా శాలువాతో సన్మానం చేసి బహుమతి అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మర్యాద పూర్వకంగా జియం కార్యాలయం నందు జియం గారిని కలవడం జరిగినది. ఈ సందర్భంగా అర్జీ.1 జియం శ్రీ లలిత్ కుమార్ గారు వారికి సెర్టిఫికేట్ ప్రధానం చేసి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేసారు. ఇట్టి కార్యక్రమములో ఓసి5 ప్రాజెక్ట్ ఆఫీసర్ డి. రమేష్, డిజియం ఫైనాన్స్ ధనలక్ష్మి భాయి, డిజియం ఎస్టేట్ కుమారా స్వామి, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, డివై పియం వేణు, సీనియర్ పివోలు ఫిరోజ్ ఖాన్, హనుమంత రావు, ఎస్టేట్ అధికారి సాంబశివరావు పాల్గొన్నారు.



# డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను పరిశీలించిన కలెక్టర్



**బోధన్, జనవరి 27 (జనంసాక్షి) :** మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం బోధన్ పట్టణంలోని విజయ మేరీ హైస్కూల్ లో ఏర్పాటు చేయనున్న డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను పరిశీలించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కోసం బోధన్ మున్సిపాలిటీకి సంబంధించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కోసం విజయ మేరీ పాఠశాలలో అనువుగా ఉన్న ఆయా విభాగాల గదులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రవాణా, పార్కింగ్ సదుపాయాలతో పాటు, భద్రతాపరమైన అంశాలను పరిశీలన జరిపారు. సబ్ కలెక్టర్ వికాస్ మహతో, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ ఇతర అధికారులతో డిస్ట్రిబ్యూషన్ కు సంబంధించిన అంశాలపై చర్చించారు. ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ప్రక్రియ సాఫీగా జరిగేలా, అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రిపోలింగ్ కు ఆస్కారం ఉండకూడదని అన్నారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, బోధన్ మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, డిఈ యోగేష్, తహసీల్దార్ విఠల్, సంబంధిత అధికారులు ఉన్నారు.

# నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్ల పరిశీలన

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ జిల్లా బ్యూరో, జనవరి 27 (జనంసాక్షి) :**కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 66 డివిజన్లకు, కరీంనగర్ జిల్లా చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలోని 14 వార్డులకు, జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులకు, హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులకు ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసింది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్ నోటిఫికేషన్ ప్రక్రియ ఏర్పాట్లను పరిశీలించారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని సందర్శించి డివిజన్ల వారీగా నామినేషన్ల స్వీకరణకు ఏర్పాటు చేసిన కౌంటర్లను పరిశీలించారు. అభ్యర్థులు వచ్చే మార్గం వెళ్లే మార్గం వేరువేరుగా ఉండాలని, నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటిస్తూ నామినేషన్లు స్వీకరించాలని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ నేపథ్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తామని పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అన్నారు.

# బిజెపి బోధన్ మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జిగా

## జంగం మధుకర్ రెడ్డి

**బోధన్, జనవరి 27 ( జనంసాక్షి ) :** బిజెపి బోధన్ మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జ్ జంగం మధుకర్ రెడ్డిని పార్టీ అధిష్టానం నియమించగా మంగళవారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో పోటీదారులకు దిశా నిర్దేశం చేశారు. బిజెపి పట్టణ అధ్యక్షులు పసుపులేటి గోపి కిషన్ వారికి పూలమాల శాలువాతో సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి గారు, అడ్లూరి శ్రీనివాస్ గారు, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి కూరేళ్ళ శ్రీధర్ గారు, నీలం సర్పంచ్ యోగేష్ గారు, ఎదపల్లి సర్పంచ్ రాంచందర్ గారు, పట్టణ మాజీ అధ్యక్షులు కొలిపాక బాలరాజు, మాజీ కౌన్సిలర్ మాసిని వినోద్, ధర్మన్న, పవన్ కుమార్, ఏనుగంటి గౌతమ్ గౌడ్, గాదె సందీప్, మిర్జాపురం అరవింద్, పప్పుల వేణు, గుంత గంగాధర్, కందికట్ల వాసు, దేవుకట్టే శివరాజ్, కలికోటే కృష్ణ, కుమార స్వామి, కస్ప లింగం, వినోద్, రాజు, చరణ్ తదితరులు పాల్గున్నారు.



# జోరందుకున్న పుర ఎన్నికల వేడి

## అభ్యర్థుల వేటలో పార్టీలు

## పట్టణంలో త్రిముఖ పోరు




**చొప్పదండి, జనవరి 27 (జనం సాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడంతో చొప్పదండి పట్టణంలో పురపాలక సంఘం ఎన్నికల వేడి జోరందుకుంది. చొప్పదండి పట్టణంలో 14 వార్డులకు అభ్యర్థుల ఎంపిక విషయంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ ,బిజెపి పార్టీ అధిష్టానం భారీగా కసరత్తులు చేస్తున్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు నియోజకవర్గంలో చొప్పదండి ఒకటే మున్సిపల్ కావడంతో ఎలాగైనా చొప్పదండి మున్సిపల్ చైర్మన్ పీఠం దక్కించుకోవాలని ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఏ వార్డుల్లో ఏ అభ్యర్థులను నిల్చబడితే గెలుస్తారో సర్వే చేపట్టి టికెట్లు ఇచ్చే యోచనలో ఉన్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు చెబుతుండగా ,గత ఎన్నికల్లో 9 స్థానాల్లో గెలుపొందిన టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల ఎంపిక విషయంలో మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డిలు చాలా జాగ్రత్తలు తీసుకుంటూ టికెట్లు ఇవ్వాలని కసరత్తులు చేస్తున్నారని తెలిసింది. చొప్పదండి పట్టణంలో బిజెపి పార్టీ ఈసారి ఎలాగైనా కాషాయపు జెండా ఎగరేయాలని ఆలోచనతో అభ్యర్థుల టికెట్ల విషయంలో కేంద్రమంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ సర్వే చేపట్టి గెలిచే అభ్యర్థులకే టికెట్లు ఇచ్చి మున్సిపల్ పై బిజెపి పార్టీ జెండా ఎగురవేయాలని ఉన్నట్లు తెలుస్తుంది. ఏది ఏమైనప్పటికీ చొప్పదండి పట్టణంలో కాంగ్రెస్ బిఆర్ఎస్ బిజెపి పార్టీల అభ్యర్థుల పోటీతో త్రిమకపోరు తప్పదని రాజకీయ పార్టీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఉమాకాంత్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సతీమణి అయేషా ఫాతిమా



**బోధన్, జనవరి 27 ( జనంసాక్షి ) :** అనారోగ్యంతో మృతి చెందిన జర్నలిస్ట్ ఉమాకాంత్ కుటుంబాన్ని మంగళవారం బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి, ఆయేషా ఫాతిమా ట్రస్ట్ వ్యవస్థాపకులు అయేషా ఫాతిమా పరామర్శించారు. ఉమాకాంత్ మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఉమాకాంత్ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఆమె వెంట ఎరాజ్ పల్లి సర్పంచ్ దాస్ గౌడ్, ఉప సర్పంచ్ పవన్ కుమార్, సాంబశివరావు, గ్రామస్తులు ఉన్నారు.

# బ్యాంకు ఉద్యోగుల నిరసన ర్యాలీ

**గోదావరిఖని, జనంసాక్షి:**యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ దేశవ్యాప్తంగా ఇచ్చిన సమ్మె పిలుపులో భాగంగా మంగళవారం స్థానిక గోదావరిఖనిలోని అన్ని బ్యాంకుల ఎంప్లాయిస్ స్థానిక మున్సిపల్ ఆఫీస్ చౌరస్తా నుండి చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా 100 మంది బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు. వారి ప్రధాన డిమాండ్స్ ఐదు రోజుల పని దినాలు ప్రకటించడం, దీనిలో ఎస్బిఐ నాయకులు నరేష్ సతీష్, యూపీఐ ఉదయ్ కుమార్, ఇతర అన్ని బ్యాంకుల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు. కేడీసీసీ దిలీప్ సాగర్ రెడ్డి శ్రీనివాస్ అధిక సంఖ్యలో బ్యాంకర్స్ పాల్గొన్నారు.



# జమ్మికుంటలో కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రముఖ వైద్యుడు సురంజన్



జమ్మికుంట, జనవరి 27 (జనం సాక్షి):ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రముఖ వైద్యుడు సురంజన్ ఆదివారం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఆయనకు కౌశిక్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం డాక్టర్ సురంజన్ మాట ్లాడుతూ కాంగ్రెస్ పార్టీలొ అనుకున్న స్థాయిలో ఆదరణ లేదని, జమ్మికుంట మున్సిపాలిటీలో గెలిచే అభ్యర్థులే కరువయ్యారని అన్నారు.ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో హుజురాబాద్ నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందనే నమ్మకం ఉందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ రెండు సంవత్సరాలు గడిచినప్పటికీ నెరవేర్చుడం లేదని అన్నారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీకి రాష్ట్రంలో ఎదురు ఉండదని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ రామస్వామి, కే డి సి సి.మాజీ వైస్ చైర్మన్ పింగిళి రమేష్, మాజీ ఎంపీపీ వెంకటేష్,మాజీ కౌన్సిలర్లు భాస్కర్, దిలీప్,రమేష్ లు పాల్గొన్నారు.

# పిడిఎస్‌యు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా సురేష్ ఎన్నిక



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 27 (జనం సాక్షి)**ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలు ఈనెల 23, 24, 25, తేదీలలో ఖమ్మం జిల్లా కేంద్రంలో భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించడం జరిగింది. ఈ రాష్ట్ర మహాసభలలో కామారెడ్డి జిల్లాకు చెందిన పిడిఎస్యు జిల్లా కార్యదర్శి జి సురేష్ నీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు బి రాకేష్ తెలిపారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థుల హక్కుల రక్షణ కోసం కామారెడ్డి జిల్లా విద్యారంగానికి అధిక నిధులు కేటాయించడం కోసం జిల్లాలోని విద్యా రంగ అభివృద్ధి బలహీన వర్గాల విద్యార్థుల అభ్యున్నతికి పోరాడుతున్న సురేష్ కి రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకోవడాన్ని కామారెడ్డి జిల్లా కమిటీ హర్షం వ్యక్తం చేస్తుందని పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు తెలిపారు.

# దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

## కమీషనర్ కు నోటీస్ అందజేత

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 27 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా మున్సిపల్ కమిషనర్ కు దేశవ్యాప్త సమ్మె. ఫిబ్రవరి 12 తేదీన జరుగు సమ్మెను కార్మికులు సమ్మెను విజయవంతం చేయాలని కామారెడ్డి జిల్లా కమిషనర్ రాజేందర్ రెడ్డి కి సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ కార్మికుల సమస్యలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని . కార్మికులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన నాలుగు చట్టాలను రద్దు చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని మున్సిపల్స్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని మున్సిపల్ కార్మికులకు పని భద్రత లాంటి సౌకర్యాలు కల్పించాలని ఆయన అన్నారు. ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని వారన్నారు ఈ కార్యక్రమంలో. ఏఐటీయూసీ. అనుబంధ సంఘం తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ మరియు ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు జిల్లా అధ్యక్షులు. ఎం లక్ష్మణ్. కామారెడ్డి పట్టణ కార్యదర్శి. ఎన్ నర్సింగరావు. నాయకులు . వి. రాజిరెడ్డి జి రాజు ఆర్ లక్ష్మణ్ ఎల్ల రాజు శ్రీధర్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# బంగారు వ్యాపారిని నమ్మించి మోసం

## రూ.54 లక్షలకు కుచ్చు టోపి పెట్టిన వైనం

## సిపి చొరవ చూపి న్యాయం చేయాలి



**ఆర్మూర్,జనవరి 27 (జనంసాక్షి):** నమ్మకం మీద సాగే బంగారం వ్యాపారన్ని,బంగారు వర్తకుడిని నమ్మించి నట్టేట ముంచిన ఘటన ఆర్మూర్ పట్టణంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం..కోమన్ పల్లి శ్రీనివాస్ బంగారు వర్తక వ్యాపారం పాత బస్టాండ్ లో నిర్వహిస్తున్నాడు.ఈ క్రమంలో తండ్రి కొడుకులైన కత్రోజి శ్రీనివాస్,కత్రోజి విష్ణు, కోమన్ పల్లి శ్రీనివాస్ మధ్య నగదు రూపంలో బంగారు వ్యాపారం కొనసాగింది.నాలుగు నెలలుగా ముందుగా డబ్బులు చెల్లించి బంగారాన్ని కొనుగోలు చేస్తూ వ్యాపారం సజావుగా సాగింది. బంగారు వర్తక వ్యాపారస్తులు ఈ విషయమై గత కొంతకాలంగా కొంతమంది సదరు వ్యక్తులకు నగదు రూపంలో బంగారాన్ని కొనుగోలు చేశారు.ఈ క్రమంలో స్థానిక వ్యాపారస్తుడు కోమన్ పల్లి దై శ్రీనివాస్ కి 600 గ్రాముల బంగారం ఇస్తానని దానికి తగ్గట్టుగా రూ.54 లక్షల నగదు కత్రోజి విష్ణు తీసుకొని ఒకరినొకరు ఒప్పందం కుదుర్చుకున్నారు.రెండు రోజుల్లో బంగారం ఇస్తానని చెప్పి బంగారం ఇవ్వకుండా నగదు తీసుకొని మోసగిస్తూ కత్రోజి విష్ణు తప్పించుకొని తిరుగుతున్నాడు.బాధితుడు డబ్బుల విషయంలో పట్టుబడి నిలదీయడంతో బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంకు ఖాతా చెక్కుపై ఆ మొత్తాన్ని వ్రాసి డబ్బులు డ్రా చేసుకోవాలని చెప్పాడు.కొన్ని రోజుల తర్వాత బ్యాంకులోకి వెళ్ళగా గతంలోనే ఖాతాను నిలిపివేసినట్లు బ్యాంక్ మేనేజర్ చెప్పాడన్నారు.ఈ విషయంలో విసిగివే జారిన బాధితుడు గత సంవత్సరం 8వ నెలలో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు.అనంతరం పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారని చెప్పాడు. బాధితుడుకి సరైన సమాధానం రాకపోవడంతో నిజామాబాద్ జిల్లా సిపి సాయి చైతన్యకు ఫిర్యాదు చేశాడు.జిల్లా సిపి తన ఆస్తులను బాధితుడికి అటాచ్ చేయాలని ఆర్మూర్ సిఐ కి ఫోన్ లో ఆదేశించాడు.నమ్మించి మోసగించిన కత్రోజి విష్ణు, తండ్రి కత్రోజి శ్రీనివాస్ పై చార్జిషీట్ దాఖలు చేయడంలో జాప్యం చేస్తున్నారు.ఈ విషయమై బాధితులు చెప్పులు అరిగేదాకా స్టేషన్ చుట్టూ తిరిగిన న్యాయం జరగడం లేదని బాధితుడు వాపోతున్నాడు.ఈ విషయమై బంగారు నగదు బదిలీ విషయము పెద్ద మొత్తంలో డబ్బులు చేతులు మారినట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.బంగారం నగదు బదిలీ విషయమై సిపి ప్రత్యేక చొరవ చూపి మోసగించిన వ్యక్తులపై చట్టరిత్య చర్యలు తీసుకోవాలని కోరాడు.

# బోయినపల్లి ప్రభుత్వ మోడల్ స్కూల్లో ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

## ప్రిన్సిపాల్ ఆరువ రఘునాథ్



బోయినపల్లి, జనవరి 27 (జనం సాక్షి) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి ప్రభుత్వ తెలంగాణ మోడల్ స్కూల్లో 2025?26 విద్యాసంవత్సరానికి గాను ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ప్రవేశాల కోసం ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ అరువ రఘునాథ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 28 నుంచి ఫిబ్రవరి 28 వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. ప్రవేశ పరీక్షను ఏప్రిల్ 19న నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆరవ తరగతి విద్యార్థులకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, ఏడవ నుంచి పదవ తరగతి విద్యార్థులకు అదే రోజున మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పరీక్ష ఉంటుందని వివరించారు.ఆరవ తరగతిలో ప్రవేశం కోరుకునే విద్యార్థులు ప్రస్తుతం ఐదవ తరగతి చదువుతూ ఉండాలని, అలాగే ఏడవ నుంచి పదవ తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లను కూడా భర్తీ చేస్తామని తెలిపారు.పాఠశాల ప్రత్యేకతలు ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్ బోర్డుల సహాయంతో బోధన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, కంప్యూటర్ ల్యాబ్, సైన్స్, సోషల్, మాథ్స్ ల్యాబ్లు, అటల్ టింకరింగ్ ల్యాబ్, గ్రంథాలయం, విశాలమైన క్రీడా మైదానం వంటి సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు.అలాగే ఉచిత నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్, యూనిఫాం అందించడంతో పాటు పూర్తిగా ఆంగ్ల మాధ్యమంలో బోధన, రాష్ట్రస్థాయి ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థుల సర్వాంగ అభివృద్ధికి ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వృత్తి విద్యా కోర్సులైన బ్యూటీ అండ్ వెల్నెస్, ఐటీ ఉ ఐటీఈఎస్ కోర్సులు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆర్టీసీ బస్సు సౌకర్యం కూడా కలదన్నారు.ప్రవేశ దరఖాస్తు ఫీజు ఓపెన్ కేటగిరి విద్యార్థులకు రూ.200, బీసీ, ఎస్సీ, ఎస్టీ, పీహెచ్సీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు రూ.125గా నిర్ణయించామని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు బివశ్రీజీనిణజీనిజీఎబ.ఇఃణణ.ణనీల.తిని వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

# కాంగ్రేస్ నాయకుడి సస్పెన్షన్ ఎత్తివేత

**ముత్తారం జనవరి 27 (జనంసాక్షి)**గత కొన్ని రోజుల క్రితం జరిగిన స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేశారనే ఉద్దేశంతో సస్పెండ్ కు గురైన ముత్తారం మండలం సీతంపల్లి,ఖమ్మంపల్లి,పోతారం, మచ్చుపేట,మైదంబండ,గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల సస్పెన్షన్ల ను ఎత్తివేశారు.తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు నాయకుల సస్పెన్షన్ వేటుపై గల వివరాలపై వివరణ ఇవ్వడంతో మంత్రి ఆదేశాలనుసారం మంగళవారం సస్పెన్షన్ల రద్దు చేసినట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు.



# ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్

## నూతన కార్యవర్గం ఎన్నిక



**జనం సాక్షి రాయికల్ :**రాయికల్ ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో అధ్యక్షునిగా చెలిమెల మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా ఇమ్మడి విజయ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా దుగ్యాల రమాపతిరావు, కోశాధికారిగా గంట్యాల ప్రవీణ్, ఉపాధ్యక్షులుగా మహమ్మద్ షాకీర్, సామల్ల మహేష్, సంయుక్త కార్యదర్శిగా పడాల రమేష్, సాంస్కృతిక కార్యదర్శిగా బెక్కం సుధాకర్, గౌరవ అధ్యక్షునిగా మాలావత్ వెంకటేష్ మరియు కార్యవర్గ సభ్యులుగా మామిడి రాజు, బొమ్మ కంటి అనిల్, తిరుమల శంకర్ గంగుల శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గానికి సభ్యులందరూ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో సీనియర్ పాత్రికేయులు చింత కుంట పాత్రికేయులు పాలేపు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి నామినేషన్లు

**చొప్పదండి, జనవరి 27 (జనం సాక్షి ):**చొప్పదండి మున్సిపల్ లో 14 వార్డుల అభ్యర్థుల ఎన్నికకు నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం బుధవారం నుండి ప్రారంభమవుతుందని మున్సిపల్ కమిషనర్ మనోహర్ తెలిపారు. పట్టణంలోని 14 వార్డులకు కాను ఐదు మంది ఆర్వోలను, ఐదు మంది ఏఆర్ఓ లను నియమించామని పేర్కొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ల పత్రాలను స్వీకరించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆయన పేర్కొన్నారు. కాగా ఎన్నికల నోటిఫికేషన్ వెలువడటంతో పట్టణంలో ఎన్నికల హడావిడి జోరందుకుంది.

# మత్తుమానండి తల్లిదండ్రుల కలలు నిజం చేయండి

## యువతకు మాజీ జెడ్పిటిసి వినతి



**సదా శివనగర్ జనవరి 27( జనం సాక్షి )** ఎంతో కష్టపడి తల్లిదండ్రులు పిల్లలను చదివించి ఉన్నత శిఖరాలకు చేర్చాలని ఆశతో ఉండగా చెడాలవాట్ల తో మత్తుకు బానిసలై యువత చెడు దారి పడుతుందని మాజీ జెడ్పిటిసి పడిగేల రాజేశ్వరరావు అన్నారు. సదాశివ నగర్ మండలం భూంపల్లి గ్రామంలో మంగళవారం తీపిరిశెట్టి శ్రీకర్ సెంట్రల్ ఇండస్ట్రియల్ ఫోర్స్ లో ఉద్యోగం సాధించిన సందర్భంగా యువకునికి శాలువాతో సన్మానించి మాట్లాడుతూ పై విధంగా అన్నారు. సమాజంలో తమకంటే ఉన్నతంగా పిల్లలు బతకాలని తల్లిదండ్రులు ఆరుగాలం కష్టపడి పిల్లలను చదివిస్తే కొందరు చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారా అన్నారు. ఇప్పటికైనా శ్రీకరం ఆదర్శంగా తీసుకొని యువత కష్టపడి ఏదో ఒకటి సాధించాలన్నారు. అటు కుటుంబానికి ఇటు గ్రామానికి కూడా భారంగా మారుతారని ఆయన హెచ్చరించారు. యువకులు సన్మార్గంలో నడిచి సమాజాన్ని ముందుకు నడిపించవలసిన బాధ్యత మీపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గైని శ్రీనివాస్, ఉప సర్పంచ్ రాజయ్య, టిఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకుడు గైని రమేష్, దేవాలయ కమిటీ అధ్యక్షుడు రాజిరెడ్డి,టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు దత్తు రావు, మాజీ ఉపసర్పంచ్ సాయిలు, సీనియర్ నాయకులు విట్టల్ రావుబాలచంద్రన్, కిషన్రావు బుచ్చిలింగం, గుల్ల శంకర్, రుస్తుం చందర్, ఎమ్ కిషన్ రావు తోపాటు పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

# కోర్కల్లో సమ్మక్క సారలమ్మ మహా జాతర సర్వంసిద్ధం

## వనం నుండి జనంలోకి వచ్చే వనదేవతల జాతర ప్రారంభం

## ప్రవాస భారతీయులు కర్ర హరిన్ రెడ్డి పర్యవేక్షణ



**వీణవంక జనవరి 27 (జనం సాక్షి)** వీణవంక నేటి నుండి జరుగనున్న సమ్మక్క - సారలమ్మ జాతరకు కోర్కల్ గ్రామానికి చెందిన ప్రవాస భారతీయులు కర్ర హరిన్ రెడ్డి పర్యవేక్షణలో సమ్మక్క జాతర సర్వంసిద్ధం అయింది.ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే సమ్మక్క జాతర ఇదే నెల 28,29,30 మూడు రోజుల పాటు జరుగనున్న వనదేవతల జాతరకు వీణవంక మండలంలోని కోర్కల్ గ్రామంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి.ఈ సంవత్సరంతో 46 వసంతాలు పూర్తి చేసుకోబోతున్న సందర్భంగా ఈ జాతరకు నిర్వాహకులు కర్ర హరిన్ రెడ్డి,సర్పంచ్ పూదరి రమ్యకృష్ణ అనిల్ గౌడ్ లు ఉత్సవ మండపాన్ని సర్వాంగ సుందరంగా వారి పరివేక్షణలో తీర్చిదిద్దారు.ప్రవాస భారతీయులు కర్ర హరిన్ రెడ్డి దగ్గరుండి భక్తుల కొరకు మంచినీటి,కరెంట్,మొక్కులు చెల్లించుకునే వచ్చే భక్తులకు క్యూలైన్లు,జంపన్న వాగు,వసతి తదితర మౌలిక వసతుల ఏర్పాట్లను పరిశీలించారు.శ్రీ లక్ష్మీనరసింహస్వామి కొలువై ఉన్నగుట్ట ముందు ఈ జాతర జరుగనుండగా తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి చుట్టు పక్కల మండలాల నుండి గ్రామాల ద్వారా భక్తులు అధిక సంఖ్యలో తరలి రానున్నారు. వనదేవతల ఆగమనం నుండి ప్రవేశం వరకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని,భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవార్లను దర్శించుకొని ఆశీర్వాదం పొందాలని కోరారు.

# మురికి కాలువల శుభ్రం చేయించిన సర్పంచ్

**ముత్తారం జనవరి 27(జనంసాక్షి)** గ్రామపంచాయతీ ఎన్నికలో ఇటీవల గెలుపొందిన సర్పంచ్ కి గ్రామంలో నెలకొన్న సమస్యలు సవాలుగా మారాయి.గత కొన్ని నెలలుగా మురికి కాలువల్లో చెత్త పేరుకుపోవడం దోమలు వ్యాప్తి చెంది గ్రామ ప్రజలు ఇబ్బంది పడడం ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రత కోసం గెలుపొందిన సర్పంచ్ చొరవ తీసుకొని పేరుకుపోయిన చెత్తను మట్టిని తొలగింప చేస్తున్నారు.మంగళవారం ముత్తారం మండలం ధర్యాపూర్ గ్రామంలో సర్పంచ్ రాపెల్లి రాజయ్య పటేల్ గ్రామపంచాయతీ కార్మికుల చేత గ్రామంలోని మురికి కాలువను శుభ్రం చేయించి గ్రామ వీధులలో మురికి నీరు నిలవకుండా ప్రధాన కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని కార్మికులతో శుభ్రం చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని గ్రామంలో వీధి దీపాలు,త్రాగునీటి సరఫరా,మురికి కాలువలు శుభ్రం చేయించడం ప్రజలకు ఇబ్బంది కలవకుండా చూడడం గ్రామ పంచాయతీ పాలకుల బాధ్యత అని అన్నారు.ఆయన ఏఎన్ఎం కళావతి తోపాటు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



## నామినేషన్ల స్వీకరణ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి



**సిరిసిల్ల టౌన్ జనవరి 28 (జనం సాక్షి)**మున్సిపల్ కార్యాలయాల్లో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సిరిసిల్ల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయాన్ని ఇంచార్జి కలెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శించి, మున్సిపల్ ఎన్నికల సందర్భంగా నామినేషన్ల స్వీకరణకు చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణకు ఎన్ని కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారని, వాటిలో ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారని, మున్సిపల్ కమిషనర్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. నామినేషన్ల దాఖలు సమయంలో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్పష్టమైన సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, సహాయార్థం ప్రత్యేక హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే ఎన్‌ఓసీ కౌంటర్ ఏర్పాటు చేయాలని సూచించారు. సందర్శనలో మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు ఉన్నారు.

## గర్భిణీ కి సకాలంలో ఏ పాజిటివ్ రక్తం అందజేత

### 41 వ సారి రక్తదానం చేసిన రవికుమార్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 27 (జనం సాక్షి)**మెదక్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలను రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణీ శాఖని మీనా అత్యవసరంగా ఏ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో,వారికి కావలసిన రక్తం దొరకకపోవడంతో కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రానికి చెందిన లక్కబత్తిని రవికుమార్ మానవతా దృక్పథంతో స్పందించి 41 వ సారి రక్తదానం చేసి ఆదర్శంగా నిలవడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ రవికుమార్ ప్రతి సంవత్సరం నాలుగు సార్లు రక్తదానంతో పాటుగా మూడు నుండి నాలుగు సార్లు తెల్ల రక్త కణాలను అందజేస్తూ ప్రాణదాతగా నిలుస్తున్నారని,ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేస్తూ మానవత్వాన్ని చాటుతున్న రక్తదాత రవికుమార్ అభినందించడం జరిగింది. ఆపదలో ఉన్న వారికి కావాల్సిన రక్తాన్ని అందజేయడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నామని రక్త దానం చేయడానికి యువత ముందుకు రావాలని అన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహకారం అందజేసిన

### అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి



**వీణవంత జనవరి 27 (జనం సాక్షి)** వీణవంక మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కర్రె సాయిలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఇట్టి విషయాన్ని గమనించిన గ్రామస్తులు వివిధ దాతల దృష్టికి తీసుకెళ్లాగా దాతలు స్పందించి అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యం లోతమ వంతుగా 20వేల రూపాయలు ఆర్థిక సహకారం మంగళవారం రోజున అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు తమ బృందంతో కలిసి మృతుడి కుమారుడు కర్రె ప్రేమ్ సాయి యాదవ్ కు ఇట్టి రూపాయలు అందజేసినారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి, మల్లారెడ్డి,కాంగ్రెస్ నాయకులు దూలం సమ్మయ్య గౌడ్,రాయణవేణి చంద్రయ్య ముదిరాజు,గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మల సమ్మయ్య ముదిరాజ్, రాయణవేణి సతీష్ ముదిరాజ్,నిమ్మల శ్రీనివాస్ ముదిరాజ్,కుటుంబ సభ్యులు ప్రేమ్ సాయి,కర్రె నర్సయ్య,తోపాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన విశ్వబ్రాహ్మణ సర్పంచిని సన్మానించిన

### విశ్వబ్రాహ్మణ సంఘం



**కథలాపూర్, జనవరి 27(జనం సాక్షి )** కథలాపూర్ మండలంలోని విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యుడు అయిన పోతారం గ్రామానికి చెందిన విశ్వబ్రాహ్మణ ముద్దుబిడ్డ ధర్మపురి స్వప్న- జలందర్ రెండవసారి పోతారం గ్రామానికి సర్పంచ్ గా ఎన్నికైన సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘం మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయం దగ్గర ఘనంగా సన్మానించడం జరిగింది . మరియు పోసానిపేట గ్రామానికి చెందిన విశ్వబ్రాహ్మణ ముద్దుబిడ్డ వేగ్యారపు ఆంజనేయులు పోసానిపేట వార్డ్ మెంబర్గా ఎన్నికైన సందర్భంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో విశ్వబ్రాహ్మణ మండల సంఘ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## పరీక్షల్లో ఫెయిల్ కావడంతో మనస్థాపంతో డిగ్రీ విద్యార్థి ఆత్మహత్య

### కాకతీయ కెనాల్‌లో దూకి మృతి



**చిగురుమామిడి జనవరి 27(జనంసాక్షి):**ఈనెల 24న హాల్ టికెట్ తెచ్చుకొనుటకు పోతున్నానని చెప్పి ఇంటి నుండి వెళ్లిపోయిన కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామానికి చెందిన కక్కెర్ల వివేక్(20) అనే యువకుడు సైదాపూర్ మండలము సోమారం గ్రామ శివారులోని కాకతీయ కెనాల్ ల్లో శవమై తెలాడు. వివరాల్లోకి వెళ్ళగా మృతుడు వివేక్ వాగేశ్వరి డిగ్రీ కాలేజీ కరీంనగర్ యందు డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. వివేక్ డిగ్రీ మొదటి సంవత్సరంలో మూడు సబ్జెక్టులు ఫెయిల్ కాగా మరల ఫీజు కట్టి ఎగ్జామ్ రాయగ మరల రెండు సబ్జెక్టులు ఫెయిల్ అయినాడు. ఈట్టి విషయము తన తల్లికి తెలిస్తే బాధపడుతుందని తనలో తానే కుమిలిపోయి గత రెండు నెలల నుండి కాలేజీకి వెళ్లకుండా ఇంటిలో ఉండి మనోవేదనకు గురై జీవితంపై విరక్తి చెంది ఇంటి నుండి వెళ్లిపోయి కాకతీయ కెనాల్ లోకి ఆత్మహత్య చేసుకున్నట్లుగా తెలిపారు. మృతునికి ఈత రాకపోవడం వల్లే మృత్యువాత పడినట్లు బంధువులు తెలిపారు. వివేక్ తల్లి సబిత ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి పోస్టుమార్టం కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై పృథ్విధర్ గౌడ్ తెలిపారు.

## అబద్ధాలకు మెసాలకు కెరాఫ్ కాంగ్రెస్ పార్టీ

**గోదావరిఖని, జనంసాక్షి:**అబద్దాలకు మె?సాలకు కెరాఫ్ కాంగ్రెస్ పార్టీ, అడ్డగోలు హమిలిచ్చి అమలు చేయకుండా ప్రజలను వచించింది రెవంత్ సర్కార్ కాంగ్రెస్ పార్టీ అని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. మంగళవారం స్దానిక కళ్యాణ్ నగర్ లక్ష్మినగర్లో కాంగ్రెస్ పార్టీ బాకీ కార్ధులను ప్రజలకు పంపిణీ చేశారు. కాంగ్రెస్ రెండు సంవత్సరాలుగా చేస్తున్న మె?సాలను మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ వివరించారు. అనంతరం అయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు సమయంలో ప్రతేక్షంగా సంతకాలు చేసిన అభయహస్తం కార్డు పేరిట ప్రతి ఇంటికి అందించి నమ్మబలికి ఎన్నికల్లో గెలిచాకా హామిలను అమలు పర్చడం లేదన్నారు. ఎన్నికల సమ యంలో దొంగ హామీలు ఇవ్వడం అధికారం లోకి వచ్చాక మర్చిపోవడం కాంగ్రెస్కు పరి పాటిగా మారిందని మండిపడ్డారు. 420 హామీలు, ఆరు గ్యారెంటీలు ఇచ్చి, 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి రెండు సంవత్సరాలు గడుస్తున్నా వాటి ఊసే ఎత్తడం లేదని దుయ్య బట్టారు. వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మి కులు, దివ్యాంగులకు డబుల్ పెన్షన్లు, ఆడబి




డ్డల వివాహానికి తులం బంగారం, పాఠశాఈ కార్యక్రమం లో నాయకులు మూల విజయ రెడ్డి గోపు అయిలయ్య యాదవ్ పర్లపల్లి రవి నారాయణదాసు మారుతి చెలకలపల్లి శ్రీనివాస్ కల్వచర్ల కృషవేణీ బాదె అంజలి ముద్దసాని సంధ్యా రెడ్డి బోడ్డుపల్లి శ్రీనివాస్ మేడి సదానందం ఆర్శనపల్లి శ్రీనివాస్ కుమార్ నాయక్ కరవేద శ్రీనివాస్ రెడ్డి పిల్లి రమేష్ జిట్టవేన ప్రశాంత్ కుమార్ బస్వరాజ్ గంగరాజ్ కిరన్ జీ కనకలక్ష్మి గుర్రం పద్మ అవూనూరి వెంకటేష్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టీబీజీకేస్ కేంద్ర కార్యాలయం.. జీడికే 11వ గని ఆవరణలో

### ఘనంగా తెలంగాణ కార్మిక సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**గోదావరిఖని, జనంసాక్షి:**తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ కార్మిక సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి హాజరయ్యా. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూపోరాటాల తో పురుడు పోసుకొని కార్మికుల హక్కుల కోసం నిరంతరం పాటు పడుతూ 7శ్రీవజూ గని ప్రమాద బాధితుల పక్షాన పోరాటంతో పురుడు పోసుకున్న తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్మికులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అందించుటలో ముందు నిలిచించిందని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో సకలజనుల సమ్మెలో అన్ని సంఘాలను కార్మికులను ఐక్యం చేయడంలో ద్వారా తెలంగాణ సాధించుటలో కీలక పాత్ర పోషించింది. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘంకార్మికులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అందించడంలో ముందు వరసలో నిలిచి గత ప్రభుత్వాలు పొడగొట్టిన డిపెండెంట్ ఉద్యోగాలను కారుణ్య నియామకాల ద్వారా సాధించి, 20,000 మందికి ఉద్యోగ అవకాశం కల్పించడం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం పాత్ర కీలకమైనదని పేర్కొన్నారు. ఆర్ జీ 1 ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి, సీనియర్ వైస్ కొమురయ్య, అధికార ప్రతినిధి పర్లపెల్లి రవి, జావిద్ పాషా, మొధుం పల్లి రాజేశం,వాసర్ల జోసెఫ్, పల్లె సురేందర్, అంబటి శ్రీనివాస్ ,పులిపాక శంకర్ , రోడ్డ సంపత్ ఉప్పులేటి తిరుపతి పిడుగు సతీస్ ఆకారపు వంశీ కోట రాజేస్ మీనుగు సురేస్ దేవేందర్ రాజ్ కుమార్ భాస్కర్ గడ్డి శ్రీనివాస్ దర్మజీ క్రిష్ణ సురేష్ గంగుల ప్రబాకర్ భరత్ చంద్ర కల్వల మహేస్ తదితరులు పాల్గొన్నారు.



## జడ్పీహెచ్ఎస్ పాఠశాలనుఆకస్మిక తనిఖీ చేసిన జిల్లానోడల్ ఆఫీసర్ కొ మ్మిడి లక్ష్మన్న

**మల్లాపూర్, సెప్టెంబర్27( జనం సాక్షి)**విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించుకునేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని జిల్లా తనిఖీ బృందం నోడల్ ఆఫీసర్ కొమ్మిడి లక్ష్మన్న సూచించారు. మల్లాపూర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాతారం లో విద్యార్థుల సామర్థ్యాలను జిల్లా ప్యానల్ తనిఖీ బృందం మంగళవారం పరిశీలించింది. పాఠశాలలోని మౌలిక వసతులు విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల రికార్డుల నిర్వహణ మార్కుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయడం తదితర అంశాలను పరిశీలించారు. తరగతి గదిలో ఉపాధ్యాయుల బోధనా విధానాన్ని పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కొమ్మిడి లక్ష్మన్న మాట్లాడుతూ విద్యార్థులు అభ్యసన సామర్థ్యాలు పెంపొందించుకునేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు సమీపిస్తున్నందున ప్రత్యేకత తరగతుల నిర్వహిస్తూ స్లిప్ టెస్ట్ ద్వారా వారి సామర్థ్యాన్ని అంచనా వేసి ఫలితాల ఆధారంగా గ్రూపులుగా విభజించాలని పేర్కొన్నారు. పాఠశాలలో తప్పక ల్యాబ్ నిర్వహించాలని సూచించారు విద్యార్థులు పఠానాస పెంపొందించడానికి గ్రంథాలయ నిర్వహణ కమిటీని పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు .వారి స్థాయిని బట్టి పుస్తకాలను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తనిఖీ బృంద సభ్యులు శ్రీ శ్రీనివాసరావు ,దాసరి ద్దిన్ ,లక్ష్మీనారాయణ నాయక్, మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీహరి, ఉపాధ్యాయులు శేషగిరి ,రాజేంద్రప్రసాద్ ,స్వామి ఉపాధ్యాయులు పాల్గొన్నారు



## ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా

# ప్రభుత్వ పని తీరు

- అర్హత ఉన్న చివరి లబ్దిదారుడి వరకు సంక్షేమ పథకాల అమలు
- 24 వేల 603 నూతన రేషన్ కార్డులు జారీ
- విద్యా, వైద్య శాఖల పని తీరు మెరుగయ్యేలా ప్రత్యేక కార్యాచరణ
- గణతంత్ర దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావు తో కలిసి జాతీయ జెండా ఆవిష్కరించి తన సందేశాన్నిచ్చిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష





**పెద్దపల్లి,జనవరి 27(జనంసాక్షి) :** ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వ పని తీరు ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన వేడుకలలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, తో కలిసి పాల్గొని పోలీసు గౌరవం వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ తన సందేశం ఇచ్చారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ అర్హులైన నిరు పేద కుటుంబాలకు రేషన్ అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం నూతనంగా 24 వేల 603 రేషన్ కార్డులు జారీ చేయడం ద్వారా అదనంగా 86,734 మంది పేదలు రేషన్ ద్వారా సన్న బియ్యం పోందుతున్నారని, ఖరీఫ్ 2024-25 సీజన్ కు సిఎంఆర్ రైస్ డెలివరి 100 శాతం పూర్తి చేసి పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిందని కలెక్టర్ పేర్కొన్నారు.వ్యవసాయ రంగం ఆధునీకరించేందుకు ప్రభుత్వ వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని పునః ప్రారంభించి, జిల్లాలో 61 మంది రైతులను ఎంపిక చేసి 23 లక్షల 36 వేల రూపాయల సబ్సిడితో వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేశామని పేర్కొన్నారు. 46 వేల 507 మంది రైతుల నుండి 3 లక్షల 10 వేల 450 మెట్రిక్ టన్నుల సన్న వడ్లు కొనుగొలు చేసి 137 కోట్ల 81 లక్షల బోనస్ రైతుల ఖాతాలలో జమ చేశామని అన్నారు. జిల్లాలో కోటి 68 లక్షల రూపాయల సబ్సిడితో మరో 3180 ఎకరాలలో ఆయిల్ పామ్ పంట విస్తరించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.మహాలక్ష్మీ పథకం క్రింద జిల్లాలోని 1,18,781 మంది లబ్దిదారులకు 9,30,027 గ్యాస్ సిలిండర్లను 26 కోట్ల 31 లక్షల సబ్సిడితో 500 రూపాయలకే పంపిణీ చేశామని , ఆర్టిసి బస్సులలో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయడం ద్వారా 169 కోట్ల 29 లక్షల రూపాయలను ఆదా చేసినట్లు తెలిపారు. జిల్లాలో నిరుపేదలకు 6166 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి లబ్దిదారులకు ప్రతి వారం నిర్మాణ పురోగతి ఆధారంగా నిధులు విడుదల చేస్తున్నామని అన్నారు.గృహజ్యోతి పథకం క్రింద జిల్లాలో 200 యూనిట్లకు లోబడి విద్యుత్తును వినియోగిస్తున్న 1,34,896 మంది కుటుంబాలకు 111 కోట్ల 55 లక్షల సబ్సిడి భరించి జీరో బిల్ జారీ చేశామని అన్నారు. టీజీ రెడ్కో ద్వారా మంథని, నంది మేడారం, శ్రీరాంపూర్, అప్పన్నపేట లో 12 కోట్ల రూపాయల వ్యవయంతో 1 మెగా వాట్ సామర్థ్యం చొప్పున విద్యుత్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు."గ్రామ స్వరాజ్యమే దేశ స్వరాజ్యం" అని చెప్పిన మహాత్మ గాంధీ స్పూర్తితో 2025-26 ఆర్థిక సంవత్సరంలో నరేగా క్రింద జిల్లాలో 66 కోట్ల 63 లక్షలు ఖర్చు చేసి 45 వేల 695 కుటుంబాలకు ఉపాధి చేకూర్చామని, జిల్లాలో 7716 మంది స్వశక్తి సంఘాలకు 477 కోట్ల 86 లక్షల రూపాయల బ్యాంకు లింకేజ్ రుణాలను, వడ్డి లేని రుణాల పథకం క్రింద 8 కోట్ల 48 లక్షల నిధులు విడుదల చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మహిళలకు ఆర్థిక , వ్యాపార నిర్వహణలో శిక్షణ ఇచ్చుటకు పెద్దపల్లి లోని రంగంపల్లి వద్ద వీ-హబ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశాం.తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు విప్లవాత్మక సంస్కరణలు చేపట్టింది. రాజీవ్ ఆరోగ్య శ్రీ క్రింద మన జిల్లాలో 91 కోట్ల 14 లక్షలు ఖర్చు చేస్తూ 37 వేల 53 మంది రోగులకు శస్త్ర చికిత్సలు నిర్వహించాం. 23 కోట్ల 75 లక్షలతో గోదావరిఖని ఆసుపత్రి వద్ద చేపట్టిన 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్, నంది మేడారంలో 5 కోట్ల 75 లక్షలతో చేపట్టిన 30 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు పూర్తి చేశామని, 51 కోట్లతో జిల్లా కేంద్రంలో చేపట్టిన 100 పడకల ఆసుపత్రి, 22 కోట్లతో మంథనిలో చేపట్టిన 50 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు.187 కోట్ల 23 లక్షల డి.ఎం.ఎఫ్.టి నిధులతో ఆర్ అండ్ బీ శాఖ ద్వారా 18 కొత్త రొడ్లు, 119 కోట్లతో కునారం ఆర్.ఓ.బి, 160 కోట్ల 30 లక్షల రూపాయలతో గోదావరిఖని లో చేపట్టిన 350 పడకల ఆసుపత్రి భవన నిర్మాణ పనులు చివరి దశలో ఉన్నాయని అన్నారు. 2025-26 సంవత్సరంలో 18 జాబ్ మేళాలు నిర్వహించి 290 మంది యువతకు ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగాలు కల్పించినట్లు తెలిపారు .అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా 16 కోట్ల 77 లక్షల ఖర్చు చేసి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పించామని, 41 లక్షలతో 468 పాఠశాలలకు గ్యాస్ సిలీండర్ లు, స్టవ్ లను పంపిణీ చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఎస్టీ, ఎస్సి, బీసీ, మైనార్టీ గురుకుల ద్వారా విద్యార్థులకు పాటు పౌష్టిక ఆహారం అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీలకు విజయవంతంగా ఎన్నికలను నిర్వహించి, నూతనంగా ఎన్నికైన సర్పంచ్, వార్డు సభ్యులకు పంచాయతీ పరిపాలన పై ప్రత్యేక శిక్షణ అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిపి రాంరెడ్డి, అదనపు కలెక్టర్ లు జే.అరుణ శ్రీ, డి.వేణు, పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు, జేఏసీ చైర్మన్ బొంకూరు శంకర్ , టిఎన్జీవో ప్రభాకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, ఆయా జిల్లా శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు,జిల్లా అధికారులు, పోలీస్ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## పెద్దపల్లి లోని పలు ప్రాంతాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే విజయరమణ రావు

**పెద్దపల్లి,జనవరి 27(జనంసాక్షి) :** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరణ చేసి విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.అనంతరం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో, పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్,జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం గాంధీ విగ్రహం వద్ద, పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయం, ప్రభుత్వ వైద్యశాలలో రిక్రియేషన్ క్లబ్, జెండా చౌరస్తా, తిలక్ నగర్, పెద్ద మసీదు వద్ద మరియు రాంపల్లి డబల్ బెడ్ రూమ్ సముదాయంలో స్థానిక నాయకులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు..ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు, ఆర్డీవో, తహసీల్దార్లు, పోలీస్ అధికారులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్, మాజీ కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచులు,ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**పెద్దపల్లి,జనవరి 27(జనంసాక్షి) :** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా.ప్రెస్ క్లబ్ అద్యక్షులు నారాయణదాస్ అశోక్,ప్రదాన కార్యదర్శి పోగుల విజయ్ లు మహనీయుల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం అధ్యక్ష,కార్యదర్శులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం 26 జనవరి 1950 నుంచి అమల్లోకి వచ్చిందని,ఈ సందర్భంగా దేశంలో కుల,మతాలకు అతీతంగా అందరు జరుపుకునే జాతీయ పండగగా పేర్కొన్నారు.స్వతంత్ర సమరయోదుల త్యాగాలను,అంబేద్కర్? రాజ్యాంగ నిర్మాత కృషిని,భారత రాజ్యాంగ విశిష్టతను వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారుడు చింతకింది చంద్రమౌళి,కోశాధికారి వీరమల్ల విద్యాసాగర్ రావు,ఉపాధ్యక్షులు కొండ లింగమూర్తి యాదవ్,ఈదునూరి జైపాల్, సంయుక్త కార్యదర్శి కొమిరిశెట్టి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు ముత్యాల కృష్ణమూర్తి, అడిచర్ల రమేష్,కొలిపాక కృష్ణ,చేగొండ రవికుమార్,ఉప్పు శ్రీనాథ్ తోపాటు ప్రెస్ క్లబ్ సభ్యు పాల్గొన్నారు...



## పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**పెద్దపల్లి, జనవరి 27(జనంసాక్షి) :** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరణ చేసి విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించింది, వారి మేధోకృషితోనే మన రాజ్యాంగం రూపుదిద్దుకుంది ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య దేశంగా భారత దేశం వర్ధిల్లుతుండటం మనందరికి గర్వకారణం అని అన్నారు. రాజ్యాంగ నిర్మాతలను స్మరిస్తూ ఎమ్మెల్యే విజయరమణ రావు ప్రజలందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 27 (జనంసాక్షి)

మున్సిపల్ కార్పొరేషన్లకు రెండవ సాధారణ ఎన్నికలు 2026రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని మున్సిపాలిటీలు మున్సిపల్ కార్పొరేషన్లకు సాధారణ ఎన్నికలు?2026 నిర్వహించేందుకు ఎన్నికల షెడ్యూల్‌ను ఎన్నికల కమిషనర్ కౌముదిని మంగళవారం ప్రకటిం చడం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీ లు, సంబంధిత అధికారులతో ఎన్నికల కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఇంచార్జీ కలెక్టర్ త్రిపాఠి, కామారెడ్డి ఏసీ ఎల్ బి మధుమోహన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, మున్సిపల్ కమిషనర్ లు నిజామాబాద్ కలెక్టరేట్ నుండి హాజరుకాగా, కామారెడ్డి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీఓ వీణ, జెడ్పీ సీఈఓ చందర్ , సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ మేరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ తక్షణమే అమల్లోకి వచ్చినట్లు తెలి యజేయడమైనది.ఎన్నికల షెడ్యూల్ ముఖ్యాంశా లు నామినేషన్ల స్వీకరణ ప్రారంభ తేదీ 28.01. 2026,ఉదయం 10.30 గంటల నుండి సాయం త్రం 5.00 గంటల వరకునామినేషన్ల దాఖలుకు చివరి తేదీ 30.01.2026 శుక్రవారం సాయం త్రం 5.00 గంటల వరకు నామినేషన్ల పరిశీలన తేదీ



31.01.2026 శనివారం ఉదయం 11.00 గంటల నుండి చెల్లుబాటు అయ్యే అభ్యర్థుల జాబితా ప్రచురణ 31.01.2026 శనివారం పరిశీలన పూర్తయిన వెంటనేఅప్పీల్ దాఖలు చేసుకునే చివరి తేదీ: 01.02.2026 ఆదివారం సాయంత్రం 5.00 గంటల వరకు అప్పీల్స్ పరిష్కార తేదీ: 02.02.2026 సోమవారం సాయంత్రం 5.00 గంటలకు ముందు నామినేషన్ ఉపసంహరణకు చివరి తేదీ: 03.02.2026 మంగళవారం మధ్యాహ్నం 3.00 గంటల వరకు తుది అభ్యర్థుల జాబితా ప్రచురణ: 03.02.2026 మంగళవారం మధ్యాహ్నం 3.00 గంటల తర్వాత పోలింగ్ తేదీ 11.02.2026 బుధవారం ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు రీ-పోల్ ఉండినట్లయితే 12.02.2026 గురువారంఓట్ల లెక్కింపు తేదీ 13.02.2026 శు క్రవారం ఉదయం 8.00 గంటల నుండి ఫలితాల ప్రకటన ఓట్ల లెక్కింపు పూర్తయిన వెంటనే ఎన్నికల ప్రక్రియ మొత్తం నిబంధనల ప్రకారం ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా



నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, అధికారులు , ప్రజలు సంపూర్ణ సహకారం అందించి ఎన్నిక లను పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలని అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సంబంధిత మున్సి పాలిటీలకు మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ తక్షణమే అమల్లోకి వచ్చింది.ఎంసీసీ అమలులో ఉన్న కాలంలో ఎలాంటి ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలకు తావు లేకుండా, అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ప్రజాప్రతినిధులు అధికారులు ఎన్నికల నియమాలను కచ్చితంగా పాటించాలని, అదేవిధంగా, పట్టణ పరిధిలో ఉన్న అన్ని రాజకీయ బ్యానర్లు, ఫ్లెక్సీలు, పోస్టర్లు, ఫోటోలు, ఇతర అభ్యంతరకరమైన ప్రచార సామగ్రిని వెంటనే తొలగించాల్సిందిగా సంబంధిత అధికారులకు ఆదేశించనైనది.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ అభివృద్ధి నా లక్ష్యం

## ○ సిరికొండ గ్రామ ప్రజలే నా బలం

కథలాపూర్, జనవరి 27(జనంసాక్షి)

కథలాపూర్ మండలంలోని సిరికొండ గ్రామంలో నూతన పాలకవర్గం ఏర్పాటైన గ్రామ సర్పంచిగా ముధం రవి గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళుతూ మంగళవారం రోజున పారిశుధ్య కార్మికులతో వాటర్ ట్యాంక్ క్లీనింగ్ చేయడం జరిగింది . మరియు గ్రామ సభ నిర్వహించి గ్రామంలోని సమస్యలపై నూతన పాలకవర్గం ప్రజల సమస్య లపై చర్చించి గ్రామ ప్రజలకు ముందుండి గ్రామ సమస్యలకు నేను వెన్నంటి ఉంటానని ఈరోజు నూతన గ్రామసభ నిర్వహించడం జరిగింది.

## ఉపాధి పనులను పరిశీలించిన ఎంపీవో



పెద్ద కొడప్గల్ జనవరి 27 (జనంసాక్షి):

పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలో మంగళవారం నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను ఎంపీఓ లక్ష్మీకాంత్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారం ఉపాధి హామీ పనులను చేయాలని, తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సుదర్శన్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు బస్వరాజ్ దేశాయ్, తదితరులు ఉన్నారు.

# ట్రాఫిక్ సమస్యలను తొలగించేందుకే సిగ్నల్ ఏర్పాట్లు

**- రానున్న రోజుల్లో మరిన్ని సిగ్నల్ లను పెంచేందుకు కృషి**

**- పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావు.**

పెద్దపల్లి,జనవరి 27(జనంసాక్షి) :

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కూనారం రోడ్డు చౌరస్తా వద్ద రూ 5 లక్షలతో పాటు సుల్తానాబాద్ పూసాల రోడ్డు చౌరస్తాలో నూతనంగా 5 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన సిగ్నల్ వ్యవస్థను పెద్దపల్లి డిసిపి రామ్ రెడ్డి , ట్రాఫిక్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ పోలీస్ శాఖ అధికారులు మరియు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిత్యం వాహనాలు పెరుగుతున్నాయని తద్వారా ట్రాఫిక్ అధికంగా పెరుగుతుందని ట్రాఫిక్ వ్యవస్థతో ట్రాఫిక్ క్రమబద్ధీకరించేలా ప్రమాదాలను నివారించేందుకు సిగ్నల్ లైట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. నిత్యం అభివృద్ధి చెందుతున్న పట్టణాలు పెద్దపల్లి, సుల్తానాబాద్ లో ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.అంబేద్కర్ చౌరస్తా నుండి గట్టేపల్లి రోడ్డు వరకు నూతనంగా నిర్మాణం చేపడుతున్న రోడ్డులో త్వరలోనే అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన సిగ్నల్ వ్యవస్థను ప్రారంభిస్తామని అన్నారు. ఎంపీడీవో కార్యాలయం సమీపన 50 లక్షలతో నిర్మాణం చేపడుతున్న ఐలాండ్ వద్ద సైతం ట్రాఫిక్ సిగ్నల్ ను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.రహదారులు విశాలంగా విస్తరించి రాకపోకలు అనేకంగా సాగుతున్నాయని తద్వారా విపరీతమైన రద్దీ పెరుగుతోందని దానికి అనుగుణంగా ట్రాఫిక్ వ్యవస్థ ఏర్పాటు చేస్తే ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు ఈర్ల స్వరూప మరియు మినుపాల ప్రకాష్ రావు, సిఐలు కె ప్రవీణ్ కుమార్,సుబ్బారెడ్డి, ట్రాఫిక్ సిఐ బి అనిల్,ఎస్ ఐ లు లక్ష్మణ్ రావు,చంద్రకుమార్,బి మల్లేశం,రాజ వర్ధన్ సహదేవ్ సింగ్,మున్సిపల్ కమిషనర్లు ఆకుల వెంకటేష్, తిప్పరాజు రమేష్ మరియు సర్కిల్ పరిధిలోని ట్రాఫిక్, ,ఎస్ఐ లు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ల తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి ఆర్టీసీ బస్టాండ్ లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

పెద్దపల్లి,జనవరి 27(జనంసాక్షి) :

పెద్దపల్లి బస్టాండ్ ఆవరణలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి స్టేషన్ మేనేజర్ రాంగోపాల్ రెడ్డి జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. రాజ్యాంగ నిర్మాతలను స్మరిస్తూ ,ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు విద్యార్థులకు, 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి కంట్రోలర్ కాలువల రామన్న, తుమ్మ రమేష్ ధర్మారం కంట్రోలర్ రామన్న, సెక్యూరిటీ అమరేందర్, అక్షయ్ కుమార్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లే ప్రజలు మీ విలువైన అభరణాలను నగదును బ్యాంకులో భద్రపరచుకోవాలి

**- పెద్దపల్లి పోలీస్**

పెద్దపల్లి,జనవరి 27(జనంసాక్షి) :

సమ్మక్క సారక్క జాతర/ మేడారం వెళ్లే ప్రజలు వారి ఇంటికి తాళం వేసి పెద్దపల్లి పట్టణం విడిచి వెళ్తున్న వారిని జాగృత పరిచే ఉద్దేశ్యంతో, ఎలాంటి దొంగతనాలు జరగకుండా ముందస్తు భాగంగా తగు సూచనలను పెద్దపల్లి పట్టణంలో పట్టణ పోలీసులు ప్రచారం చెయ్యడం జరిగినది.వేరే ఊరికి వెళుతున్న వారు తమ విలువైన ఆభరణాలను మరియు నగదును బ్యాంకుల్లో భద్రపరచుకోవాలని లేదా తమ వెంట తీసుకొని వెళ్ళగలరని సూచించారు.వేరే ఊరికి వెళ్తున్న వారు,తమ సమాచారాన్ని పోలీస్ స్టేషన్ లో తెలపగలరు. కాలనీ నందు అనుమానస్పదంగా ఎవరైనా సంచరిస్తున్న అట్టి సమాచారాన్ని డయల్100 ద్వారా లేదా ఈ క్రింది ఫోన్. నెంబర్ లను సంప్రదించి పోలీసు వారికి తెలియజేయగలరు. పెద్దపల్లి పోలీస్ స్టేషన్..8712659484,8712656506.

# దేశ భవిష్యత్తు యువత చేతుల్లో

**పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయరమణారావు**

పెద్దపల్లి,జనవరి 27(జనంసాక్షి) : 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే చింతకుంట విజయయరమణరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా మాటాడుతు దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందని యువత చెడుదారులకు పోకుండా ఉన్నతమైన మార్గాన్ని ఎంచుకోవాలని ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించిందని వారి మేధోకృషితోనే మన రాజ్యాంగం రూపుదిద్దుకుందని ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య దేశంగా ఈరోజు భారత దేశం వర్ధిల్లుతుండటం మనందరికి గర్వకారణం అని అన్నారు. రాజ్యాంగ నిర్మాతలను స్మరిస్తూ పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలకు,స్వాతంత్ర సమరయోధులకు ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్,మేనేజర్ లింగయ్య, అసిస్టెంట్ ఇంజనీర్ సతీష్, టౌన్ ప్లానింగ్ అధికారులు, నరేష్,వినయ్,కిరణ్, ఆర్ ఐ శ్రీశైలం,అకౌంటెంట్ నాగవేణి,మెప్మా( టీఎంసీ) స్వప్న,మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది,మాజీ కౌన్సిలర్లు, పట్టణ పుర ప్రముఖులు నాయకులు,తదితరులు పాల్గొన్నారు.





# హరిదాస్‌నగర్ గ్రామంలో ఉపాధి హామీ పనులు ప్రారంభం

**ఎల్లారెడ్డిపేట, జనవరి 27, (జనంసాక్షి) :**
ఎల్లారెడ్డిపేట మండలంలోని హరిదాస్‌నగర్ గ్రామంలో సర్పంచ్ చిర్రం నాగరాజు యాదవ్, పంచాయితీ పాలకవర్గం ఆధ్వర్యంలో మంగళవారం ఉపాధి హామీ పనులను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ నాగరాజు మాట్లాడుతూ గ్రామంలో ఉపాధి కూలీలకు అందరికి పనులు లభించేలా చూడడం జరుగుతుందన్నారు. ఉపాధి కూలీలు ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వేసవికాలం సమీపిస్తున్నందున కూలీలకు తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రమేష్, ఉపసర్పంచ్ గుమ్మడి సతీష్, వార్డు సభ్యులు సతీష్, పులి లత, తిప్పరవేణి ఎల్లం, బొల్లు గంగయ్య, ఉత్తర్ల లక్ష్మణ్, బొల్లు పర్శరాములు, పంతంగి మహేష్, శంకర్, శ్రీను, రాజు, నర్సింహులు, శోభన్, సాయి, రమేష్, విజయ్‌లు పాల్గొన్నారు.

## బోరు మోటర్‌ను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్

**ఎల్లారెడ్డిపేట, జనవరి 27, (జనంసాక్షి) :**
ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలో మంగళవారం మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ షేక్ సాబేర బేగం ప్రభుత్వం మంజూరు చేసిన బోరు మోటర్‌ను ప్రారంభించారు. గ్రామశివారులో గల 9వ వార్డులో నీటి ఇబ్బంది ఉన్నదని ఆ కాలనీవాసులు పంచాయతీ పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన సర్పంచ్ దొమ్మాటి నర్సయ్య గ్రామపంచాయతీ ద్వారా మోటర్‌ను బిగించి వార్డు ప్రజలకు నీటి కొరత లేకుండా చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మధుసూధన్‌రెడ్డి, వార్డు సభ్యులు సమ్మద్, ప్రమీల, మహేందర్, వెంకట లక్ష్మి, రాజు, సాయి, కృష్ణ, జెల్ల రవి, జల్లె గణేష్, నరసింహులు, నవీన్, దివ్యభారతిలు పాల్గొన్నారు.



## నిరుద్యోగ యువత ఉచిత ఓల్వో ఆపరేటర్ శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

యైటింక్లయిన్ కాలనీ జనవరి 27 (జనంసాక్షి) : సింగరేణి ప్రభావిత గ్రామ,సింగరేణి కార్మిక కుటుంబాల పిల్లలకు ఉచిత ఓల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ శిక్షణ ఇవ్వనున్నట్లు ఆర్జీ-2 సీనియర్ పీఓ నలివెల్లి వేణుగోపాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వోల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ శిక్షణ కోసం 10వ తగరతి ఉత్తీర్ణులై ఉండాలి, భారీ మోటార్ వాహన డ్రైవింగ్ లైసెన్స్, 3యేండ్ల అనుభవం ఉండాలన్నారు. మొదటి విడతగా ఫిబ్రవరి 2 నుండి 21 వరకు 18రోజులపాటు శిక్షణనివ్వనున్నట్లు తెలిపారు. మొత్తం 60మంది అభ్యర్థులకుగాను ప్రతి ఏరియా నుండి అర్హత కలిగిన 5గురిని ఎంపిక చేసి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇట్టి అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని అలాగే అభ్యర్థులు మరిన్ని వివరాల కోసం ఆర్జీ-2 ఎంవీటీసీ కార్యాలయంలో మేనేజర్‌ని సంప్రదించాలని కోరారు.

## ఆయిల్‌పామ్ సాగుతో మెండుగా లాభాలు

### కొనరావుపేట మండల కేంద్రంలో సాగుపై అవగాహన కార్యక్రమం




**కోనరావుపేట(జనంసాక్షి):**
జిల్లా ఉద్యాన, వ్యవసాయ, సహకార శాఖల ఆధ్వర్యంలో కొనరావుపేట మండల కేంద్రంలో మంగళవారం ఆయిల్‌పామ్ సాగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు వేముండ్ల మల్లవ్వ, వేముండ్ల ఐలయ్య, పిట్టల అనిత, వేముండ్ల నాగరాజు, పుష్పలత పాల్గొనారు. ఈ సందర్భంగా 15 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా అధికారులు రైతులకు ఆయిల్ పామ్ సాగు విధానం, దీర్ఘకాలిక లాభాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఆయిల్ పామ్ సాగు ద్వారా రైతుల ఆదాయం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి లోకేష్, మండల వ్యవసాయ అధికారి దుర్గరాజ్, విస్తరణ అధికారి రమేష్, ప్రియునిక్ ఏరియా మేనేజర్ ప్రేమసాయి రెడ్డి, ఆఫీసర్ నాగరాజు మరియు రైతులు పాల్గొన్నారు.



# సుల్తానాబాద్‌లో ఫిబ్రవరి 2,3న సీఎం కప్ క్రీడా పోటీలు

**సుల్తానాబాద్,జనవరి 27 (జనంసాక్షి) :**
ఈ నెల 28 నుంచి 30 తేదీల వరకు నిర్వహించాల్సిన మున్సిపాలిటీ, మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు అనివార్య కారణాలవల్ల వాయిదా పడినట్లు మండల విద్యాశాఖ అధికారి రాజయ్య తెలిపారు. వాయిదా పడిన ఈ క్రీడా పోటీలను ఫిబ్రవరి 2, 3 తేదీలలో మున్సిపాలిటీ, మండల స్థాయిలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సీఎం కప్ క్రీడా పోటీల్లో వాలీబాల్, కబడ్డీ, ఖో-ఖో, అథ్లెటిక్స్ విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాల్సిందిగా మండల విద్యాశాఖ అధికారి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్ జి ఎఫ్ కార్యదర్శి ప్రణయ్, ఫిజికల్ డైరెక్టర్స్ ప్రసాద్, ఆసియా, సంధ్య, శ్రీవాణి, సరోజ, వెంకటేష్, సత్యం, శివ, అజ్జు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి ఖో-ఖో పోటీలకు గురుకుల సుల్తానాబాద్ విద్యార్థి ఎంపిక



సుల్తానాబాద్,జనవరి 27 (జనంసాక్షి) :
నారాయణపేట జిల్లాలో ఈ నెల 18, 19, 20 తేదీలలో నిర్వహించిన 35వ తెలంగాణ రాష్ట్రస్థాయి సబ్?జూనియర్స్ అండర్14 బాలుర ఖో-ఖో పోటీలలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, సుల్తానాబాద్?కు చెందిన విద్యార్థి ఎం మల్లేష్ అద్భుత ప్రతిభను ప్రదర్శించి జాతీయస్థాయి ఖో-ఖో పోటీలకు ఎంపికయ్యాడు. ఈ ఎంపికతో అతడు తెలంగాణ రాష్ట్ర ఖో-ఖో జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నాడు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎం. కృష్ణమాచార్య, వైస్ ప్రిన్సిపల్ కే. కోటి,పి. రాజ్‌కుమార్,ఫిజికల్ డైరెక్టర్ పీడీ.డి. ప్రసాద్, పీఈటీ సురేందర్లు వెల్లడించారు. జాతీయస్థాయి ఖో-ఖో పోటీలు ఈ నెల 27, 28, 29, 30 తేదీలలో హర్యానా రాష్ట్రం కురుక్షేత్రలో జరగనున్నట్లు తెలిపారు. ఈ ఘనత సాధించిన విద్యార్థిని పెద్దపల్లి జిల్లా పీఈటీ అధ్యక్షులు వి. సురేందర్ కార్యదర్శి డీ. రమేష్, సుల్తానాబాద్ పీఈటీ కార్యదర్శి ప్రణయ్, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, అంతర్జాతీయ ఖో-ఖో క్రీడాకారుడు గెల్లు మధుకర్ యాదవ్, పెద్దపల్లి జిల్లా ఖో-ఖో సంఘం కార్యదర్శి వేల్పుల కుమార్, అధ్యక్షుడు లక్ష్మణ్, కోశాధికారి ఈ. నరేష్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థి జాతీయస్థాయిలో సత్తా చాటుకుని రాష్ట్రానికి మరింత పేరు ప్రతిష్టలు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

# ఆర్జీ-2 ఏరియాలో అన్ని గనులపై ఘనంగా టీబీజీకేఎస్ ఆవిర్భావ వేడుకలు

**యైటింక్లయిన్ కాలనీ జనవరి 27 (జనంసాక్షి) :**
ఆర్జీ-2 ఏరియాలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆవిర్భావ వేడుకలు జరిగాయి. మంగళవారం ఓసిపి-3 కృషి భవన్, వకీల్‌పల్లి గని ఇతర విభాగాల్లో, యూనియన్ కార్యాలయ ఆవరణలో టీబీజీకేఎస్ యూనియన్ 24వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి, కేంద్ర ఉపాధ్యక్షులు చెరుకు ప్రభాకర్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా యూనియన్ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రామ్మూర్తి మాట్లాడుతూ 2014లో టిఆర్ఎస్ ప్రభుత్వము ఏర్పడ్డాక అప్పటివరకు పెండింగ్లో ఉన్న 3400 మందికి ఒకే దఫా ఉద్యోగాలు ఇచ్చిన ఘనత టీబీజీకేయస్ యూనియన్‌దేనని, 1998లో అప్పుడున్న జాతీయ కార్మిక సంఘాలు డిపెండెంట్ ఉద్యోగాలను కాల రాస్తే తిరిగి 2017లో కారుణ్య నియామకాల పేరుతో తీసుకొచ్చిన ఘనత కూడా అప్పుడున్న రాష్ట్ర ప్రభుత్వం, టీబీజీకేయస్‌దేనని, మ్యాచింగ్ గ్రాంట్, తల్లిదండ్రులకు కార్పొరేట్ వైద్యం,10 లక్షల వడ్డీ లేని రుణాన్ని, రెండు అదనపు పీహెచ్డీలను, ఉద్యోగస్తుల క్వాటర్లలో ఫ్రీ ఏసీ కనెక్షన్, ఉద్యోగుల పిల్లలకు కంపెనీ హాస్పిటల్ లో రెండో కాన్పు ఇలాంటివి చెప్పుకుంటూ పోతే 70కి పైగా హక్కులను సాధించిన ఘనత టీబీజీకెయస్ యూనియన్‌దేనని కొనియాడారు. ఇప్పుడు గెలిచిన యూనియన్‌యని చెప్పుకుంటున్న ఏఐటియూసి ఎన్నడూ లేని విధంగా ఉద్యోగస్తులను డిస్మిస్ చేయడము మరియు 150 మస్టర్లు చేయని ఉద్యోగస్తులకు ఛార్జ్ షీట్లను, ఐదు సంవత్సరాల ట్రాన్స్ఫర్ పాలసీని ఇలా కొత్తగా సర్కులర్లను తీసుకు రావడంలాంటి కార్యక్రమాలు తీసుకురావడంతోపాటు, గత 23-24 సంవత్సరంలో వచ్చిన లాభాల నుండి 2000 కోట్లను, 2024-25 సంవత్సరంలో వచ్చిన లాభాల నుంచి 4 వేల కోట్లను పక్కకు పెట్టి ఇప్పటివరకు ఒక్క డంపర్ గానీ, ఒక డోజర్‌నిగానీ ఒక్క కొత్త మైన్‌ను గాని ప్రారంభం చేయకుండా 6000 కోట్లను ఇప్పుడున్న ప్రభుత్వం దారి మళ్ళిస్తే ఇప్పుడున్న గెలిచిన యూనియన్ చూస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి వత్తాసు పలుకుతుందన్నారు. రాబోయే యూనియన్ ఎలక్షన్‌లో టిటీబీజీకేఎస్ యూనియన్‌ని గెలిపించినట్లయితే ఇటువంటి కార్మిక వ్యతిరేక విధానాలని తిప్పి కొట్టే బలమైన యూనియన్ టీబీజీకేయస్ యూనియన్‌నే కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు మామిడి తిరుపతి, కూర తిరుపతి, చల్లా రవీందర్ రెడ్డి, అబ్బు శ్రీనివాస్ రెడ్డి, పి. హరి ప్రసాద్, బొడ్డు రమేష్, దాసరి శ్రీనివాస్, మార్క నరేష్, చౌద శ్రీనివాస్ చంద్రశేఖర్, రౌతు రాజు, నరేందర్, అంబి రాకేష్, పల్లె నాగరాజు, గెల్లు సదయ్య, రాము, అశోక్, కామ వెంకటేశ్వర్లు, మహిపతి, రామ చందర్, దాముఖ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# పాలితం సర్పంచ్ పై అనుచిత వ్యాఖ్యలు

## అట్రాసిటీ కేసు పెడతామని బెదిరింపులపై గ్రామస్తుల ఆగ్రహం

**పెద్దపల్లి,జనవరి 27(జనంసాక్షి) :** పెద్దపల్లి మండలం పాలితం గ్రామ సర్పంచ్ వేలిచాల రాజయ్య గౌడ్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడమే కాకుండా,ప్రశ్నించిన గ్రామస్తులపై తిరిగి అట్రాసిటీ కేసులు పెడతామని బెదిరించడంపై సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది. ఈ ఘటనపై మంగళవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్?లో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం ప్రతినిధులు మరియు పాలితం గ్రామస్తులు విలేకరుల సమావేశం నిర్వహించి అసలు నిజాలను వెల్లడించారు. గ్రామ సర్పంచ్ రాజయ్య గౌడ్ దొంగలకు సపోర్ట్ చేస్తున్నారంటూ బీఆర్ఎస్ కార్యకర్త బసల్లి నరేష్ చేసిన వ్యాఖ్యలతో ఈ వివాదం మొదలైందన్నారు. ఈ క్రమంలో నరేష్ భార్య అరుణ,గ్రామ ప్రథమ పౌరుడైన సర్పంచ్ ను ఉద్దేశించి నడిరోడ్డుపై బూతులు తిడుతూ,అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని గ్రామస్తులు తీవ్రంగా తప్పుబట్టారు. సర్పంచ్ ను అలా దూషించడం పద్ధతి కాదని ప్రశ్నించడానికి గ్రామస్తులు ఆమె ఇంటికి వెళ్లగా,అరుణ మరియు నరేష్ కుటుంబం దీనిని కుల దూషణగా చిత్రీకరించే ప్రయత్నం చేశారని గ్రామస్తులు తెలిపారు.




తమపై గొడవకు వచ్చారని ఆరోపిస్తూ,సర్పంచ్ తోపాటు గ్రామస్తులందరిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతామని బెదిరింపులకు దిగుతున్నారని వారు ఆరోపించారు. ఈ విషయంపై ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం ప్రచార కార్యదర్శి బసెల్లి నారాయణ మాట్లాడుతూ రాజకీయ కక్షలతో గ్రామంలో కులాల మధ్య చిచ్చు పెట్టడం సరైన పద్ధతి కాదన్నారు. కేవలం ప్రశ్నించినందుకు అట్రాసిటీ కేసుల పేరుతో భయపెట్టడం చట్టాన్ని దుర్వినియోగం చేయడమేనని మండిపడ్డారు. సర్పంచ్‌ను దూషించిన వారు క్షమాపణ చెప్పాల్సింది పోయి,కుల రంగు పులమడం రాజ్యాంగబద్ధమైన చట్టాలను కించపరచడమేనని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ఘటనపై పోలీసు ఉన్నతాధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి గ్రామస్తులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పాలితం గ్రామ ప్రజలు జంజర్ల మల్లిక,రెడ్డిమల్ల లక్ష్మి, సటు సౌందర్య,జంజర్ల లక్ష్మి,కొప్పుల సంపత్,కొప్పుల ఆదర్శ్,మామిడిపల్లి రవి, ఈదునూరి శ్రీనివాస్,జంజర్ల శ్రీనివాస్ , తదితరులు పాల్గొని తమ ఆవేదనను వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావు**



**పెద్దపల్లి,జనవరి 27(జనంసాక్షి) :** పెద్దపల్లి పట్టణంలోని 1వ వార్డు బందంపల్లి బిఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ వీరబోయిన శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ మాదసి రవీందర్, ప్రసాద్, కడారి తిరుపతి, దామోదరీ శ్రీనివాస్, కొలకాని రవి, నక్క శంకర్, చిట్టవేన మహేష్ మరియు 20 మంది నాయకులు బి.ఆర్.ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి



ఆహ్వానించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయరమణ రావు పెద్దపల్లి పట్టణంలోని 21వ వార్డు శాంతినగర్లో విద్యుత్ ప్రజాబాటలో భాగంగా ఎస్.ఎస్ 137/100కేవీఏ ట్రాన్స్ ఫార్మర్ ను 160 కేవీఏ గా అదనపు కెపాసిటీ పెంచి విద్యుత్ అధికారులతో మరియు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సూపరిండెంట్ ఇంజనీర్, డివిజనల్ ఇంజనీర్, ఎ.డి.ఈ, ఎ .ఈ లు, మాజీ కౌన్సిలర్లు, శాంతినగర్ కాలని వాసులు,కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధ తిరుపతిని గెలిపిస్తే 13వ వార్డును ఆదర్శ వార్డుగా అభివృద్ధి చేస్తాం

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**



**సుల్తానాబాద్,జనవరి 27 (జనంసాక్షి) :** సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసాల 13వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సిద్ధ తిరుపతిని రానున్న మున్సిపల్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపిస్తే, 13వ వార్డును మరింత సమగ్రంగా అభివృద్ధి చేస్తానని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్పష్టం చేశారు. సోమవారం 13వ వార్డులో వివిధ నూతన అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత పట్టణాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. మౌలిక వసతుల కల్పన, అంతర్గత రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ, తాగునీరు, పారిశుద్ధ్య పనులను వేగవంతం చేస్తూ ప్రతి వార్డును అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నామని అన్నారు. 13వ వార్డులో మరిన్ని అభివృద్ధి పనులను చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని, ఇందుకు ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సిద్ధ తిరుపతికి అండగా నిలవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా సిద్ధ తిరుపతి వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాడని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సిద్ధ తిరుపతి తండ్రి సిద్ధ కనకయ్యతో తనకు ఎంతో కాలంగా సన్నిహిత సంబంధాలు ఉన్నాయని గుర్తు చేశారు. ప్రజాసేవలో ఆయన చేసిన సేవలు మరువలేనివని, అదే సేవాభావాన్ని కుమారుడు సిద్ధ తిరుపతి కూడా కొనసాగిస్తాడని తెలిపారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే సుల్తానాబాద్ పట్టణానికి మరింత నిధులు తీసుకొచ్చి అన్ని వార్డులను సమానంగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే విజయ రమణారావు హామీ ఇచ్చారు. 13వ వార్డు ప్రజలు ఆలోచించి ఓటు వేసి సిద్ధ తిరుపతిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన - ఎంపీడీఓ ప్రియాంక

**పెద్దపల్లి,జనవరి 27(జనంసాక్షి) :** కమాన్ పూర్ మండలం పెంచి కల్ పేట్ గ్రామంలో నిర్వహించనున్న సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లను కమాన్‌పూర్ ఎంపీడీఓ ప్రియాంక,ఎంపీఓ సౌమ్య మంగళవారం పరిశీలించారు. జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, రహదారులు, వైద్య సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు వంటి అంశాలపై సంబంధిత అధికారులకు కమిటీ సభ్యులు సూచనలు చేశారు. ప్రత్యేకంగా పారిశుద్ధ్య నిర్వహణపై దృష్టి సారించి, చెత్త తొలగింపు, మరుగుదొడ్ల ఏర్పాటు సక్రమంగా చేయాలని ఆదేశించారు. అలాగే జాతర సమయంలో ట్రాఫిక్ నియంత్రణ, విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైన వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. భక్తులు శాంతియుతంగా జాతరను నిర్వహించుకునేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పల్లె మాధవి-నారాయణ, పంచాయతీ కార్యదర్శి ప్రవళిక సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ సభ్యులు, గ్రామ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ పట్టణంలో ఎమ్మెల్యే విస్తృత పర్యటన

**సుల్తానాబాద్,జనవరి 27(జనంసాక్షి) :**



పట్టణంలోని 15వ వార్డులో మంగళవారం స్థానిక బస్టాండ్ వెనుక వీధిలోని కాలనీవాసుల సమస్యలను పరిశీలించి కాలనీ నుండి బస్టాండ్ లోపల నుండి కాలీ నడక బాట వసతి కల్పించాలని స్థానికులు కోరగా, వెంటనే స్పందించి ఆర్టీసీ రీజినల్ మేనేజర్ కు ఫోన్ చేసి సమస్యను ఆయన దృష్టికి త్వరగా పరిష్కారం చేయాలనీ కోరిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు. అనంతరం కాలనీలో ఇంటర్నెట్ రోడ్లను సిసి రోడ్లుగా అభివృద్ధి చేసేందుకు, డ్రైనేజీలు నిర్మించేందుకు హామీ ఇచ్చి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. రెండు మాసాల్లోగా రోడ్డు నిర్మాణం పూర్తవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# బహుజన రాజ్య స్థాపనతోనే అణగారిన వర్గాలకు న్యాయం

**- జిల్లా అధ్యక్షులు ఇరికిల్ల రాజనర్సయ్య**

**- బహుజనుల గోస కరపత్రం ఆవిష్కరణ**

**పెద్దపల్లి,జనవరి 27(జనంసాక్షి) :** స్వతంత్ర భారతంలో 78 ఏళ్లు గడుస్తున్నా బహుజనుల జీవితాల్లో ఎలాంటి మార్పు రాలేదని,వారి సమస్యలను ఎలుగెత్తి చాటేందుకే బీఎస్పీ పోరాడుతుందని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఇరికిల్ల రాజనర్సయ్య పేర్కొన్నారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు 78 ఏళ్ల బహుజనుల గోస కరపత్రాన్ని జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఇరికిల్ల రాజనర్సయ్య మాట్లాడుతూ రాబోయే మున్సిపాలిటీ మరియు కార్పొరేషన్ ఎన్నికల కోసం బహుజన్ సమాజ్ పార్టీ సమరోత్సాహంతో సిద్ధంగా ఉందని ప్రకటించారు. జిల్లాలోని అన్ని స్థానాల్లో పార్టీ అభ్యర్థులను బరిలోకి దించుతున్నామని,ప్రజలు ఏనుగు గుర్తుకు ఓటు వేసి బహుజన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్ వరికిల్ల మల్లేష్,ఇంచార్జ్ పేగ నరేష్,జిల్లా ఉపాధ్యక్షులు నర్ల గోపాల్ యాదవ్,జిల్లా ఈ.సి.సభ్యులు బొంకురి రమేష్,జిల్లా మహిళా కన్వీనర్ కాంపెల్లి అనిత,పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షులు బోంకురి దుర్గయ్య,రామగుండం అధ్యక్షులు జనగామ లింగయ్య,ఇంచార్జ్ జింక ఉదయ్, ప్రధాన కార్యదర్శి సాతురి అనిల్,పట్టణ అధ్యక్షురాలు రామిళ్ళ శారద,తదితరులు పాల్గొన్నారు.

